తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

గురువారం నవంబర్ 20 2025 | సంపుటి :03 | సంచిక :140 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131




## భవిష్యత్తు తరాలకు మేలు చేసేలా విజన్ డాక్యుమెంట్: డిప్యూటీ సీఎం భట్టి

- రాష్ట్రం రెండేళ్లలో సాధించిన ప్రగతి, భవిష్యత్తును ప్రపంచానికి చూపడమే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

హైదరాబాద్: రాష్ట్రం రెండేళ్లలో సాధించిన ప్రగతి, భవిష్యత్తును ప్రపంచానికి చూపడమే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో 2047 విజన్ డాక్యుమెంట్‌పై సమావేశం నిర్వహించారు. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్య సాధన కోసం అడుగులు వేస్తున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. ఐఎస్‌బీ అధికారులు.. వివిధ శాఖలను సంప్రదించి ప్రాథమిక కసరత్తు పూర్తి చేశారన్నారు. తెలంగాణను ఎలా తీర్చిదిద్దనున్నామో డాక్యుమెంట్ ద్వారా వివరించాలని నిర్ణయించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు.రెండేళ్లలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణం తదితర విషయాలను డాక్యుమెంట్‌లో ప్రస్తావించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ శాఖల కార్యదర్శులు, మంత్రులతో చర్చించి విజన్ డాక్యుమెంట్‌కు తుది రూపు తీసుకురావాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, సీఎస్ రామకృష్ణరావు, ఉన్నతాధికారులు జయేష్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించిన సీఎం రేవంత్



- రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు.
- నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం (డిసెంబరు 9) నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు.
- రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు.
- ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు.

హైదరాబాద్: ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా అంతకుముందు నెక్లెస్ రోడ్‌లో ఆమె విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు.

రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం (డిసెంబరు 9) నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు. (%ఱవశ్రీఖఅస్త్రుఖఱఖ చీవషం)
"ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలి" అని సీఎం అన్నారు.

# జల్ జీవన్ మిషన్ కు సత్యసాయి బాబా అంకురం: పవన్ కళ్యాణ్




- ప్రజల దాహార్తిని తీర్చాలన్నది బాబా ఆలోచన
- నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు అనుమతులు
- ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ వల్లే సాధ్యం
- రాయలసీమలో జన్మించడం మహానుభావులకే సాధ్యం
- బాబా సేవా స్ఫూర్తిని కొనసాగిస్తాం

పుట్టపర్తి, నవంబర్ 19

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పించిన జల్ జీవన్ మిషన్ పథకానికి భగవాన్ సత్యసాయి బాబా ఎప్పుడో అంకురం వేశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం తెలిపారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు.

పేజి 2లో

## బాబా చూపిన బాటలోనే నడుద్దాం: మంత్రి లోకేష్

- సత్యసాయి శత జయంతి ఉత్సవాలు వైభవం
- మనుషుల్లో ప్రేమ ఉన్నంతవరకు బాబా మన మధ్యే
- ప్రపంచస్థాయి విద్య, వైద్య సేవలు
- ప్రధాని మోదీ హాజరు, స్మారక నాణెం విడుదల
- ముఖ్యమంత్రితో పాటు ప్రముఖులు హాజరు



మిగతాది 2లో

## సచిన్ టెండూల్కర్‌కు బాబా అనుబంధం

- బాల్యం నుంచే దైవ సంబంధ అనుభూతి
- వైట్‌ఫీల్డ్‌లో బాబా దర్శనం మరవలేనిది
- అడగకుండానే సందేహాలు చెప్పేవారు
- 2011 ప్రపంచ కప్ విజయం బాబా ఆశీస్సే
- బాబా ఆశీస్సులు ఎప్పుడూ నడిపిస్తున్నాయి



మిగతాది 2లో

## పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో మోసమే: షర్మిలా రెడ్డి




- బాబు, జగన్‌లు ప్రజలను మోసం చేశారు
- కాంగ్రెస్ పక్షాన ప్రభుత్వానికి బాండ్ పేపర్
- హామీ అమలుపై చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
- రైతులకు ఎకరాకు రూ. 25 వేలు ఇవ్వాలి
- స్టీల్ ప్లాంట్‌ను చంపే కుట్ర జరుగుతోంది

విజయవాడ, నవంబర్ 19

మాజీ ముఖ్యమంత్రులు చంద్రబాబు, జగన్ లు 11 ఏళ్లుగా ఎమ్.ఓ.యుల, పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆగ్రహం తెలిపారు.



## సింగరేణి భవన్ ముట్టడికి యత్నం..

### కవిత అరెస్ట్

హైదరాబాద్: నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు.



పేజి 2లో

## బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్.ఓ. ప్లాంట్లు

- రూ. 20.29 కోట్లు మంజూరు: మంత్రి సవిత
- 922 హాస్టళ్లలో రూ. 16.85 కోట్లతో ఏర్పాటు
- 55 గురుకులాల్లో ప్లాంట్ల కోసం రూ. 3.44 కోట్లు
- 45 రోజుల్లో ఏర్పాటు పూర్తికి ఆదేశం
- విద్యార్థుల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రాధాన్యం



అమరావతి, నవంబర్ 19

రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, బీసీ సంక్షేమ హాస్టళ్లు, ఎం.జె.పి. గురుకులాల విద్యార్థుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ, ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటుకు రూ. 20.29 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియను 45 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆమె బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

పేజి 2లో

# సంపాదకీయం

## విపక్షాల దౌర్బల్యమే మోదీ విజయం

'మీరు బిహార్‌లో ఎన్నికల కవరేజ్‌కు వెళ్లి పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చు. అక్కడ ఎన్డీఏ అధికారంలోకి రావడం ఖాయం' అని ఎన్నికల షెడ్యూలు ప్రకటించకముందే ఒక సీనియర్ జర్నలిస్టు సలహా ఇచ్చారు. ఆయన ఏ ఉద్దేశంతో ఈ సలహా ఇచ్చారో కానీ.... 'మీరు బిహార్‌లో ఎన్నికల కవరేజ్‌కు వెళ్లి పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చు. అక్కడ ఎన్డీఏ అధికారంలోకి రావడం ఖాయం' అని ఎన్నికల షెడ్యూలు ప్రకటించకముందే ఒక సీనియర్ జర్నలిస్టు సలహా ఇచ్చారు. ఆయన ఏ ఉద్దేశంతో ఈ సలహా ఇచ్చారో కానీ దేశంలోని పరిస్థితులు చూస్తుంటే ప్రధాని మోదీకి దేశ రాజకీయాల్లో తిరుగులేదనే అభిప్రాయం చాలా మందిలో నెలకొని ఉన్నదని తెలుస్తోంది. మోదీకి మించిన, బలమైన నాయకుడు ఇతర పార్టీల్లో లేకపోవడం మాత్రమే కాదు, భారతీయ జనతా పార్టీకున్న ఎన్నికల యంత్రాంగం, పటిష్ఠ వ్యూహరచన చేసే శక్తి, కింది స్థాయి నుంచి పరిస్థితులను అధ్యయనం చేసి అవసరమైన చర్యలు తీసుకోగల నిశిత దృష్టి, అన్నిటినీ మించి వ్యవస్థలపై ఉన్న పట్టు మూలంగా కమలనాథులను ఓడించడం కాంగ్రెస్‌కు, ఇతర పార్టీలకు సాధ్యం కాదేమోనన్న అంచనా చాలా మందికి ఉన్నది.

అయినప్పటికీ బిహార్‌లో ఫలితాలు భిన్నంగా ఉండవచ్చునేమో అన్న ఆశలు బీజేపీ వ్యతిరేకులకు చివరివరకూ మిణుకుమిణుకుమంటూనే ఉన్నాయి. దాదాపు 20 ఏళ్లు నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రిగా ఉండడం, బీజేపీకి స్థానిక నాయకుడంటూ లేకపోవడం మాత్రమే కాదు, ఎన్నికల కమిషన్ అక్రమాలు చేస్తున్నదన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రతిపక్షాలు ఉధృతంగా ప్రయత్నం చేయడం, బలహీనవర్గాలకు మోదీ వ్యతిరేకమని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారనే ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తీవ్రయత్నాలు చేయడం మూలంగా ప్రతిపక్షాలు పుంజుకోవచ్చుననే అభిప్రాయం చాలా మంది వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాహుల్‌గాంధీ, తేజస్వి యాదవ్ ఇద్దరూ చేపట్టిన ఓటర్ అధికార యాత్రకు భారీ ఎత్తున ప్రతిస్పందన లభించింది. ఒక లక్ష్యం ప్రకారం గ్రామీణ, సెమీ అర్బన్ ఏరియాలో ఈ యాత్రను చేపట్టారు. గయాలో తొక్కిసలాటలో ఒక యువకుడు కూడా మరణించాడు. ముఖ్యంగా సీమాంచల్‌లో రాహుల్ యాత్ర అన్ని రికార్డులను అధిగమించి 2 లక్షలకు పైగా జనాన్ని ఆకర్షించింది. ఎన్నికల ప్రచార సమయంలో కూడా రాహుల్, ప్రియాంక, తేజస్వి సభలకు జనం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

'బహిరంగ సభలకు, యాత్రలకు జనం పెద్ద సంఖ్యలో హాజరు కావడం, హాజరైన జనం ఓటర్లుగా మారడం అనేది ఒకటి కాదు' అనేది చరిత్రలో అనేకసార్లు రుజువైంది. 1994లో పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పాల్గొన్న ఏలూరు సభకు లక్షలాది మంది హాజరయ్యారు. కానీ ఆశ్చర్యకరమేమంటే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కేవలం 26 సీట్లు రాగా, తెలుగుదేశం 216 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ కంటే వామపక్షాలకు ఎక్కువ(34) సీట్లు లభించాయి. 1977లో ఎమర్జెన్సీ అనంతరం ఉమ్మడి బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఇందిరాగాంధీ రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లినా పెద్ద సంఖ్యలో జనం ఆమెకు నీరాజనాలు పట్టారు. కానీ ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ బిహార్‌లో అప్పుడున్న మొత్తం 54 సీట్లను కోల్పోయింది. ఈ రెండు సంఘటనలతో పాటు రాహుల్ సభలకు పెద్ద సంఖ్యలో జనం రావడాన్ని బట్టి రెండు అంచనాలకు రావచ్చని స్పష్టమవుతోంది. ప్రజా వ్యతిరేకత అనేది ఉంటే అది పైకి కనపడకుండా చాప కింద నీరు లాగా పాకుతుంది. ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు ఇద్దరూ కాంగ్రెస్ పట్ల ప్రజా వ్యతిరేకతను కనిపెట్టలేకపోయారు. ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో రాహుల్ విఫలమయ్యారు. 2014లో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ జనం నాడిని పసిగట్టి అందుకు తగ్గ వ్యూహరచన చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమవుతోంది. ప్రతికూల అంశాలను కూడా మోదీ అనుకూలంగా మార్చుకోగలిగితే, అనుకూల అంశాలను కూడా రాహుల్ వ్యతిరేకంగా మార్చుకుంటున్నారేమో!

ఆశ్చర్యమేమంటే, రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ సభలకు పెద్ద సంఖ్యలో జనం వచ్చిన నియోజకవర్గాలన్నిటిలోనూ కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోయింది. కాంగ్రెస్ గెలిచిన ఆరు సీట్లలో మూడు సీట్లు అతి స్వల్ప మెజారిటీతో గెలిచింది. కాంగ్రెస్ 5 సీట్లలోనూ, ఆర్‌జేడీ ఒక సీటులోనూ డిపాజిట్ కోల్పోగా ఎన్డీఏ ఎక్కడా డిపాజిట్ కోల్పోకపోవడం గమనార్హం.

ఒక యంత్రాంగం అంటూ లేకపోవడం వల్ల కాంగ్రెస్ ఓడిపోయింది. కానీ ఆర్‌జేడీ ఘోర వైఫల్యమే బిహార్ ఎన్నికల్లో అన్నిటికంటే విడ్డూరమైన విషయం. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్‌జేడీ అన్ని పార్టీల కంటే ఎక్కువగా%-% అంటే 75 సీట్లు గెలుచుకుంది. ఈసారి తన సీట్లు తప్పకుండా పెంచుకుంటుందని చాలా మంది ఆశించారు. బిహార్‌లో మండల్ రాజకీయాల్లో బలమైన పునాది ఉన్న రాష్ట్రీయ జనతాదళ్ 143 సీట్లలో పోటీ చేసి కేవలం 25 సీట్లు మాత్రమే గెలుచుకోవడానికి కారణం ఏమిటి? ఆర్‌జేడీకి ప్రధాన ఓటు బ్యాంక్ అయిన యాదవులకూ, ఇతర అత్యంత వెనుకబడిన సామాజిక వర్గాలు, మహిళలు, దళితులకూ మధ్య వైరుధ్యం ఈ ఎన్నికల్లో కొట్టొచ్చినట్లు కనపడిందని ఒక విశ్లేషకుడు తెలిపారు. యాదవులకు 37 శాతం సీట్లిచ్చి, అత్యంత వెనుకబడిన వర్గాలకు కేవలం 11 శాతం సీట్లు ఇవ్వడం వల్ల ఆర్‌జేడీ కొత్త సామాజిక పునాదిని ఏర్పర్చుకోలేకపోయిందని ఆయన చెప్పారు. తన సొంత కుటుంబంలోని లుకలుకలనే ఆర్‌జేడీ పరిష్కరించుకోలేకపోయింది. ఆర్‌జేడీ తన వైఫల్యానికి గతంలో లాగా కాంగ్రెస్ వంటి మిత్రపక్షాలను నిందించేందుకు వీలు లేకుండా పోయింది. తాను పోటీ చేసిన సీట్లలో నాలుగోవంతు కూడా గెలుచుకోలేనప్పుడు ఇతరులను నిందించి అర్థం లేదు.

ఇంకా ఆశ్చర్యకరమయిన విషయం ఏమంటే దేశంలో ఎన్నో పార్టీల తరపున వ్యూహకర్తగా పనిచేసిన ప్రశాంత్ కిశోర్ స్వయంగా పార్టీ పెట్టి, గత ఏడాది కాలంగా జనం మధ్యలో తిరగడం ప్రారంభించారు. అనేకమంది మాజీ బ్యూరోక్రాట్లు, మేధావులకు టిక్కెట్లు ఇచ్చారు. ఆయన సభలకు కూడా జనం భారీగా హాజరయ్యారు. ఇంతకాలం తాను పార్టీల నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయలను ఆయన విచ్చలవిడిగా ఖర్చు పెట్టారు. బిహార్‌లో జన ప్రభంజనం వీస్తుందని, బొటాబొటి మెజారిటీ వచ్చినా అది తన ఓటమిగానే భావిస్తానని ఆయన చెప్పుకున్నారు. కానీ ఆయన మాటలన్నీ ప్రగల్భాలుగా మిగిలిపోయాయి. ఆయన స్థాపించిన 'జన సురాజ్ పార్టీ' 238 స్థానాల్లో పోటీ చేస్తే 236 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయింది. రాజకీయ పార్టీలు ఎంతవరకు ఇలాంటి వ్యూహకర్తలను నమ్మాలో గ్రహించేందుకు ప్రశాంత్ కిశోర్ ఘోర వైఫల్యం ఒక ఉదాహరణ.

ప్రశాంత్ కిశోర్ మాత్రమే కాదు, మహాగఠ్ బంధన్‌లో ఉన్న అన్ని పార్టీలు గతంలో కంటే ఘోరంగా పరాజయం పొందడానికి రకరకాల కారణాలు చెబుతున్నారు. మండల్ రాజకీయాలకు నెలవైన బిహార్‌లో ఎవరూ ఊహించలేని మార్పు జరుగుతున్నదని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు. అది బీజేపీ సీట్ల సంఖ్య ఈసారి గతంలో కంటే ఎక్కువ పెరగడమే కాక, బీజేపీతో చేతులు కలిపిన పార్టీలు కూడా తమ సంఖ్యా బలాన్ని పెంచుకోవడం కూడా. బీజేపీ హిందుత్వ రాజకీయాలు బిహార్‌లోనూ ప్రభావం చూపుతున్నాయని ఒక విశ్లేషకుడు అంటే, ప్రజలు మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధికి స్వాగతం పలుకుతున్నారని ఎన్డీఏ భాగస్వామి పక్షమైన తెలుగుదేశం అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశ్లేషించారు. ఏమైనా బిహార్‌లో బీజేపీ సారథ్యంలో ఎన్డీఏ విజయం సాధించడం దేశ రాజకీయాల తీరుతెన్నులపై ప్రభావం చూపక తప్పదు.ప్రతిపక్ష కూటమిలో మొదటి నుంచి పొడజూపిన అంతర్గత వైరుధ్యాలు కూడా ఈ ఫలితాలకు దారితీసి ఉండవచ్చు. ఓటర్ అధికార యాత్ర ద్వారా ప్రదర్శించిన వాపును బలుపుగా మార్చుకోవడంలో కాంగ్రెస్, ఆర్‌జేడీ విఫలమయ్యాయి. సీట్ల సర్దుబాటులో రెండు పార్టీలు చివరి వరకు ఘర్షించడం, స్నేహపూర్వక పోటీ పేరుతో దాదాపు 10 సీట్లలో కాంగ్రెస్ మిత్రపక్షాలతో తలపడడం, ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును ప్రకటించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం, ఉమ్మడి మేనిఫెస్టో విడుదలకు రాహుల్‌గాంధీ హాజరుకాకపోవడం, ఆర్‌జేడీపై లాలూ హయాంలో పడ్డ జంగిల్ రాజ్ ప్రభావం ప్రజలు మరచిపోకపోవడం లాంటి అనేక కారణాల వల్ల మహాగఠ్ బంధన్ ఒక సమైక్య శక్తిగా ఏనాడూ కనిపించలేదు. అదే సమయంలో బీజేపీ, ఎన్డీఏ మిత్రపక్షాలు తమ మధ్య విభేదాలను ఎంతో ముందుగా పరిష్కరించుకోవడం, హోంమంత్రి అమిత్ షా ఢిల్లీని కూడా విస్మరించి దాదాపు 20 రోజులు అక్కడే మకాం వేయడం, మోదీ ఉధృతంగా ప్రచారం చేయడం, ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను తొలగించలేకపోయినా హిందూ ఓట్లను సంఘటితం చేయగలగడం ఎన్డీఏ గెలుపునకు దారితీసింది.

# కరుణ, శాంతి, కర్మలపై ఆలోచించాలి

సేవ పరమో ధర్మః అనేది మన జీవన విధానంలో ఉందని, 'లవ్ ఆల్ సర్వ్ ఆల్' అని భగవాన్ సత్యసాయి బాబా బోధించారని, ఆచరించారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. సత్యసాయి బాబా 100వ జయంతి ఉత్సవాలకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, కిషన్ రెడ్డి, మంత్రి నారా లోకేష్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.100 స్మారక నాణేన్ని విడుదల చేశారు. సత్యసాయి స్మారక తపాళా బిళ్లల్ని ప్రధాని, ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. కుశ్వంత్ హాల్లో సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్న అనంతరం, హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన శతజయంతి ఉత్సవాల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

### ప్రధాని మోదీ సందేశం

సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం మనకు ఒక వరమని ప్రధాని తెలిపారు. బాబా పాటించిన ప్రేమ, సేవ భావన ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మందిని ప్రభావితం చేస్తోందని, ఆయన జీవితమే వసుధైక కుటుంబకం అనే భావనతో ఉండేదన్నారు. దేశవ్యాప్తంగా ఎక్కడ ప్రకృతి వైపరీత్యం వచ్చినా సత్యసాయి సేవా దళ్ సభ్యులు సేవలు అందిస్తున్నారని, భుజ్ భూకంపం సమయంలో సేవాదళ్ చేసిన సేవలు తనకు బాగా గుర్తున్నాయని తెలిపారు. 3 వేల కిలోమీటర్లకు పైగా తాగునీటి పైపుల్ని ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తి తీర్చారన్నారు. ఉచితంగా వైద్యం అందిస్తున్న సంస్థలను బాబా నిర్మించారని, సుకన్య సమృద్ధి యోజన కోసం ట్రస్టు వేల మంది బాలికలకు ఆర్థిక సాయం అందిస్తోందని ప్రధాని తెలిపారు.

### గిర్ జాతి గోవుల పంపిణీ

సత్యసాయి ట్రస్టు తరపున వంద గిర్ జాతి గోవులను పేదవారికి తన చేతుల మీదుగా అందించడం సంతోషంగా ఉందని, పేద ప్రజల జీవితాలు ఈ గోవుల ద్వారా మారుతాయని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం ముందుకు వెళ్తోందని, ఇందులో ప్రజల భాగస్వామ్యం అవసరమని, 'వోకల్ ఫర్ లోకల్' మంత్రాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ కరుణ, శాంతి, కర్మ అనే విధానాల ద్వారా ముందుకు వెళ్లాలని సూచించారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు

ఈ భూమిపై మనం చూసిన దైవ స్వరూపం భగవాన్ సత్యసాయి బాబా అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రేమ, సేవ, ప్రశాంతత, పరిష్కారానికి బాబా ప్రతిరూపమని, 'లవ్ ఆల్ సర్వ్ ఆల్ హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్' అనేది ఆయన చూపిన దారి అని అన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన సత్యసాయి బాబా దాన్ని బోధించారు, ఆచరించారు, ఫలితం చూపించారని తెలిపారు.

భక్తుల్ని ఎంతో ప్రేమగా 'బంగారూ' అంటూ ఆయన పిలిచే పిలుపు ఎప్పటికీ గుర్తుంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. ట్రస్ట్ కార్యక్రమాలపై పలుమార్లు తనతో చర్చించారని, విలువలతో కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకూ ఉచితంగా అందిస్తున్నారని, 102 సత్యసాయి విద్యాలయాలు 60,000 మందికి ఉత్తమ విద్యను అందిస్తున్నాయని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ, జనరల్, మొబైల్ ఆస్పత్రుల ద్వారా రోజూ రోగులకు సేవలు అందుతున్నాయన్నారు. రూ.550 కోట్లు ఖర్చు పెట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులో 1600 గ్రామాలు, 30 లక్షలకు పైగా జనాభాకు తాగునీటిని అందించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం

# బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్.ఓ. ప్లాంట్లు

మొదటి పేజీ తరువాయి

బీసీ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే నాణ్యమైన భోజనం కోసం సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని, పరిశుద్ధమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు.

మంజూరు చేసిన రూ. 20.29 కోట్లలో, 922 బీసీ హాస్టళ్లలో ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటుకు రూ. 16.85 కోట్లు విడుదల చేశామని తెలిపారు. అలాగే 109 ఎం.జె.పి. గురుకులాలకు గానూ 54 గురుకులాల్లో ఇప్పటికే ప్లాంట్లు ఏర్పాటు చేశామని, మిగిలిన 55 గురుకులాల్లో ఆర్.ఓ. ప్లాంట్ల కోసం రూ. 3.44 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

ఈ ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియను రాబోయే 45 రోజుల్లో పూర్తి చేయాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను, ఎం.జె.పి. గురుకులాల కార్యదర్శి మాధవీలతను మంత్రి సవిత ఆదేశించారు.

# పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో మోసమే: షర్మిలా రెడ్డి

మొదటి పేజీ తరువాయి

సి.ఐ.ఐ సమ్మిట్ పేరుతో చంద్రబాబు 'డబ్బా' కొడుతున్నారని, విజన్, పట్టుదల లేవని ఆమె విమర్శించారు. 20 లక్షల కోట్ల పెట్టుబడులు అంటే సంతోష పడాలో, నవ్వుకోవాలో అర్థం కావడం లేదని అన్నారు.

ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలనేది కాంగ్రెస్ సిద్ధాంతమని, భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు రావాలని కోరుకుంటామని తెలిపారు. కానీ గత 11 ఏళ్లుగా పెట్టుబడుల పేరుతో జరుగుతున్నది మోసమేనని, చంద్రబాబు, జగన్ లు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు.

2014-19 మధ్య చంద్రబాబు మూడు సమ్మిట్‌లు పెట్టి 1761 ఎమ్.ఓ.యులు కుదుర్చుకుని 19 లక్షల కోట్ల పెట్టుబడులు, 30 లక్షల ఉద్యోగాలు అన్నారని, 10 శాతం కూడా గ్రౌండ్ కాలేదని విమర్శించారు. అలాగే జగన్ 2023లో విశాఖ వేదికగా గ్లోబల్ సమ్మిట్ పెట్టి 387 ఎమ్.ఓ.యులు చేసుకుని 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు అని ఊదరగొట్టారని, ఆయన హయాంలో కూడా 10 శాతం అమలు కాలేదని అన్నారు. ఇద్దరి హయాంలో చేసుకున్న పెట్టుబడులు వచ్చి ఉంటే రాష్ట్రం ఎప్పుడో అభివృద్ధి జరిగేది, నిరుద్యోగులు ఉండేవాళ్ళు కాదని ఆమె తెలిపారు. ఇప్పటికీ ఉద్యోగాలు లేక యువత బయట రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, టిఫిన్ సెంటర్లలో పని చేసే గత్యంతరం ఉండేది కాదని అన్నారు.

### బాండ్ పేపర్‌పై సంతకం చేయండి

కాంగ్రెస్ పార్టీ పక్షాన చంద్రబాబుకి ఒక బాండ్ పేపర్ పంపిస్తున్నామని, 613 ఎమ్.ఓ.యులు, 16.31 లక్షల ఉద్యోగాలు, 13 లక్షల కోట్ల పెట్టుబడులు అని రాసి సంతకం పెట్టాలని డిమాండ్ చేశారు. ఎప్పటిలోగా అమలు అవుతాయో చెప్పి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సూచించారు.అన్నదాత సుఖీభవ పథకాన్ని దుఃఖీభవ చేశారని విమర్శించారు. కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 వేలు ఇస్తుంది అని హామీ ఇచ్చి, ఇప్పుడు కేంద్రం ఇచ్చే పి.ఎం. కిసాన్ తో లింక్ పెట్టారని అన్నారు. మొన్నటి తుఫాన్‌కి 20 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే, దానిని 4 లక్షలకు కుదించారని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

స్టీల్ ప్లాంట్ పై చంద్రబాబు మాటలు దారుణమని, ప్లాంట్‌ను చంపి అదానీకి ఇవ్వాలని కుట్ర చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ బాధ్యత మరిచి నింద కార్మికుల మీద పెడతారా అని ప్రశ్నించారు.

# సింగరేణి భవన్ ముట్టడికి యత్నం..

మొదటి పేజీ తరువాయి

సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా.. పోలీసుల కళ్లుగప్పి ఆమె ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకుని ముట్టడికి ప్రయత్నించారు.

# హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలో విషాదం.. లిఫ్టులో ఇరుక్కొని బాలుడి మృతి

హైదరాబాద్: నగరంలోని ఎల్లారెడ్డిగూడలో విషాద ఘటన చోటుచేసుకుంది. కీర్తి అపార్ట్‌మెంట్స్‌లో లిఫ్ట్‌లో ఇరుక్కొని బాలుడు మృతి చెందాడు. అపార్ట్‌మెంట్ అయిదో అంతస్తులో నివాసం ఉండే నరుసు నాయుడు చిన్న కుమారుడు హర్షవర్ధన్ (5) మధురానగర్‌లోని శ్రీనిధి పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం పాఠశాల నుంచి తల్లి, సోదరుడితో పాటు ఇంటికి వచ్చిన బాలుడు లిఫ్ట్‌లో అయిదో అంతస్తులోకి వెళ్లాడు. తిరిగి కిందికి దిగుతున్న క్రమంలో 4, 5 అంతస్తుల మధ్య లిఫ్ట్‌లో ఇరుక్కుపోయాడు. వెంటనే బాలుడిని బయటకు తీయగా.. అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బంజారాహిల్స్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బాలుడి మృతితో అపార్ట్‌మెంట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జల్ జీవన్ మిషన్ కు సత్యసాయి బాబా అంకురం: పవన్ కళ్యాణ్

మొదటి పేజీ తరువాయి

ఏ ప్రభుత్వం ఆలోచన చేయని రోజుల్లో ఓ ఆధ్యాత్మిక గురువుగా ప్రజల దాహార్తిని తీర్చాలన్న ఆలోచన సత్యసాయి బాబా చేశారని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఆ సత్కార్యానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వపరమైన అనుమతులను సత్వరం అందేలా చూశారని అన్నారు. నేడు ఆ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో లక్షలాది మంది ప్రజలకు తాగునీరు అందుతోందని చెప్పారు. ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న వ్యక్తుల వల్లే ఇది సాధ్యమన్నారు.

సేవా స్ఫూర్తిని కొనసాగిస్తాం

సత్యసాయి బాబా గొప్ప ఆధ్యాత్మిక తేజస్సు కలిగినవారని, విపరీతమైన నీటి కొరత ఉండే రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం జిల్లాలో ఆయన పుట్టడం మహానుభావులకే సాధ్యమని పవన్ కళ్యాణ్ తెలిపారు. విదేశీయులు సైతం బాబా గొప్పదనం గురించి ఎక్కువ చెబుతారని, ఆయన సేవాతత్పరతకు సచిన్ టెండూల్కర్ లాంటి ప్రముఖులు సైతం ప్రభావితమయ్యారని గుర్తుచేశారు. బాబా వారి సేవా స్ఫూర్తిని నరేంద్ర మోదీ నేతృత్వంలో ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు.

అంతకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పవన్ కళ్యాణ్ సాయి కుల్వంత్ హాల్లో సత్యసాయి బాబా వారి మహా సమాధిని దర్శించుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రూ. 100 స్మారక నాణాన్ని, పోస్టల్ స్టాంపులను విడుదల చేశారు.

# బాబా చూపిన బాటలోనే నడుద్దాం: మంత్రి లోకేష్

మొదటి పేజీ తరువాయి

భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాలు శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తిలో వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొని ప్రసంగించారు. బాబా చూపిన బాటలో అందరం నడుద్దామని ఆయన పిలుపునిచ్చారు.

మనుషుల్లో ప్రేమ ఉన్నంత వరకు సత్యసాయి బాబా మన మధ్యే ఉంటారని మంత్రి లోకేష్ తెలిపారు. ఇక్కడకు వచ్చినపుడల్లా 'బంగారూ' అని బాబా పిలిచినట్లుగా అనిపిస్తుందని సత్యసాయి బాబాను స్మరించుకున్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో సత్యసాయి ట్రస్ట్ విద్య, వైద్య సేవలు అందిస్తోందని మంత్రి తెలిపారు.

కాగా, సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ముందుగా సాయి కుల్వంత్ హాల్‌లో సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. అనంతరం హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు సచిన్ టెండూల్కర్, ఐశ్వర్యా రాయ్ బచ్చన్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

ఉత్సవాల్లో భాగంగా బాబా జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ. 100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. వి.వి.ఐ.పి.ల రాక సందర్భంగా పుట్టపర్తిలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

# సచిన్ టెండూల్కర్‌కు బాబా అనుబంధం

మొదటి పేజీ తరువాయి

భారత రత్న, క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవంలో పాల్గొని, బాబా పట్ల తనకున్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని, దివ్యానుభూతులను హృదయపూర్వకంగా పంచుకున్నారు. ఆయన సందేశం భక్తులను కదిలించేలా, బాబా మహిమను గుర్తుచేసేలా నిలిచింది.

"సత్యసాయి బాబాకు నా ప్రణామాలు. ఆయన నాకు చిన్నతనం నుంచే ఒక దైవసంబంధం లాంటి అనుభూతిని ఇచ్చారు" అని తన బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ సచిన్ తెలిపారు. తనకు ఐదేళ్ల వయసులో ఉండగా ఎక్కడికైనా వెళ్లినా, 'ఈ బాలుడు బాల సత్యసాయి బాబాలా ఉన్నాడు' అని అందరూ చెప్పేవారని, తరువాత బాబాతో ఏర్పడిన అనుబంధం ఆ మాటలకు అర్థం చూపిందని ఆయన తెలిపారు.

1990లలో వైట్‌ఫీల్డ్‌లో భగవాన్ సత్యసాయి బాబా దర్శనం పొందిన సందర్భాన్ని సచిన్ ప్రత్యేకంగా గుర్తుచేసుకున్నారు. "మనం అడగకపోయినా మన మనసులో ఏముందో, ఏ సందేహం వుందో బాబా ముందుగానే చెప్పేవారు. ఇది నమ్మశక్యం కాకపోయినా... నేను అనుభవించిన సత్యం" అని ఆయన తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యంపై బాబా ఇచ్చిన బోధనలు తన జీవితాన్ని ప్రభావితం చేశాయని తెలిపారు.

ప్రపంచ కప్ సమయంలో ఆశీస్సులు

2011 ప్రపంచ కప్‌కు సంబంధించిన మరచిపోలేని ఘట్టాన్ని ఆయన పంచుకున్నారు. "ఆ వరల్డ్ కప్ సమయంలో అపారమైన అంచనాలు, ఒత్తిడి ఉండేవి. బెంగళూరులో మా క్యాంప్ జరుగుతున్నప్పుడు బాబా ఫోన్ చేసి, ఒక పుస్తకం పంపించానని చెప్పారు. ఆ పుస్తకం నాలో అనూహ్యమైన విశ్వాసాన్ని రగల్చింది" అని సచిన్ అత్యంత భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. "2011లో ముంబైలో ఇండియా, శ్రీలంక మధ్య జరిగిన ఫైనల్‌లో భారత జట్టు గెలిచి ట్రోఫీ అందుకున్నప్పుడు... అది నా జీవితంలో గోల్డెన్ మూమెంట్. అది బాబా ఆశీస్సుల వల్లే సాధ్యమైంది" అని తెలిపారు. ఆ విజయంతో బాబా తనకు అంతర్గత శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రసాదించారని తెలిపారు. "బాబా మన వెంట ఉంటే భయం అనే మాటనే ఉండదు. ఆయనను స్మరించడం ఒక ఆశీర్వాదం" అని అన్నారు.

ఈ శతజయంతి వేడుకల్లో పాల్గొనడం తనకు ఒక గొప్ప సత్కారం, అదృష్టం, ఆధ్యాత్మిక అనుభూతి అని, "బాబా ఆశీస్సులు ఎప్పుడూ మనతో ఉన్నాయి... మమ్మల్ని నడిపిస్తున్నాయి" అని సచిన్ తెలిపారు.

# మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలిసి స్వర్గీయ ఇందిరాగాంధీకి నివాళు లర్పించిన కార్పొరేటర్ దొడ్ల...


**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



దివంగత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి కార్పొరేటర్లతో కలిసి అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాజీ ప్రధాని దివంగత ఇంద్ర గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ కుమారును మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ సత్యం శ్రీరంగం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



ఒడిశా వ్యవహారాల, ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ్ కుమార్ నియమితులైన సందర్భంగా టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలుతెలియజేశారు.
ఏఐసీసీ కార్యదర్శిగా ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జిగా నియమితులైన జెట్టి కుసుమ్ కుమార్ ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలుచెప్పారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మీ నిరంతర సేవ, క్రమశిక్షణ, మరియు పార్టీపట్ల ఉన్న నిబద్ధత ఈ ప్రతిష్టాత్మక పదవిని అందుకోడానికి కారణమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లిలో ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన బండి....




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గంలోని దిల్ కుష్ నగర్, బాలనగర్ డివిజన్ కి చెందిన డి రమేష్ నాంచార్య దాసికి 60 వేల రూపాయల చెక్కు ఈశ్వరమ్మ భూపతికి 60 వేల రూపాయల చెక్కులు మంజూరైనాయి. కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ ఒక లక్ష 20 వేల రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బుధవారం కూకట్పల్లి నియోజకవర్గం శ్రీ హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, సప్పిడి భాస్కర్, అయాజ్ ,సుధాకర్, అలీ గోపాల్ చౌదరి ,శివా చౌదరి ,రంగారావు ,హరిప్రసాద్, యాదయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కెపిహెచ్బిలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు...

**కూకట్పల్లి నవంబర్ 18తెలుగు వెలుగు**




వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు జనసేన పార్టీ తెలంగాణ వీర మహిళ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కుకట్ పల్లి కెపిహెచ్బి ఫిఫ్త్ ఫేజ్ జనసేన పార్టీ రాష్ట కార్యాలయంలో వీర మహిళలు ఝాన్సీ లక్ష్మీభాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వీరమహిళ విభాగం చైర్మన్ మండపాక కావ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాగ్యలక్ష్మి, పద్మజ, ముంతాజ్, శిరీష, దీపికా, శ్రావణి, రేవతి, జన సైనికులు ,వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండ్రోజుల ఎన్‌కౌంటర్లు బూటకం

**- అదుపులోకి తీసుకుని దారుణంగా కాల్చివేత**
**- కోర్టులో హాజరు పర్చకుండా ఎన్‌కౌంటర్**
**- ఎన్‌కౌంటర్లపై న్యాయవిచారణకు సిపిఎం డిమాండ్**

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ఏజెన్సీలో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టులను ముందుగానే నిర్బంధించి, అరెస్టు చేసి కోర్టు ముందు ఉంచే అవకాశం ఉన్నప్పటికీ పోలీసులు అన్యాయంగా బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని వార్తలు వచ్చాయన్నారు. చట్ట విరుద్ధమైన బూటకపు ఎన్‌కౌంటర్లను సీపీఎం ఖండిస్తుందని తెలిపారు. విజయవాడ, ఏలూరు, కాకినాడ వంటి నగరాల్లో పోలీసులు దాడులు చేసి 50 మందికి పైగా మావోయిస్టులు, వారి అనుయాయులను నిర్బంధించారన్నారు. వివిధ చోట్ల నిర్బంధించబడిన వీరిని వెంటనే సంబంధిత న్యాయ స్థానాల ముందుంచాలని కోరారు. అమాయక గిరిజనులను మావోయిస్టులకు సహకరిస్తున్నారని, మిలిషియాగా పనిచేస్తున్నారని పోలీసులు వివిధ రూపాల్లో వేధిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. వేధింపులను, నిర్బంధాన్ని వెంటనే నిలిపివేయాలని సీపీఎం నేత శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# కూకట్పల్లిలో ఘనంగా మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరాగాంధీ జయంతి వేడుకలు...

**కూకట్పల్లి నవంబర్ 18 తెలుగు వెలుగు**





దివంగత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు కూకట్పల్లిలో బుధవారం ఘనంగా జరిగాయి. టి పి సి సి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జయంతి సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలానగర్ డివిజన్ లో శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరై పూల మాల చేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు ఇందిరా గాంధీ నవంబర్ 19, 1917 సంవత్సరం భారతదేశంలోని అలహాబాద్ లో జన్మించార నీ చిన్నతనంలోనే తన తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ సహకారంతో దేశ రాజకీయాల్లోకి ప్రవేశించి తనదైన ముద్ర వేసారు అన్నారు. ఆమె బలమైన దృఢ సంకల్పం కలిగిన నాయకురాలు జాతీయ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆమె న్యాయకత్వంలో దేశ ప్రధాన మంత్రి పదవి లో ఉన్నప్పుడు బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో ఆమె పోషించిన పాత్ర వంటి ముఖ్యమైన సంఘటనలు కోకొల్లలన్నారు. 1984 అక్టోబర్ 31 న ఆమె హత్యకు గురయ్యే వరకు దేశ చరిత్ర అత్యంత ప్రభావ వంతమైన నాయకులలో ఒకరిగా భారతదేశ భవిష్యత్తు ను రూపొందించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు అన్నారు. దేశ ప్రజల మనసులో ఇప్పటికి ఎప్పటికి శాశ్వతంగా నిలిచి పోయారని బండి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఎం సి చైర్మన్ పుష్పా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, తూము ఎల్లారావు, ఎల్లేష్ యాదవ్, సంధ్య, పులి శివ, శివ చౌదరి, సప్పిడి భాస్కర్, కృష్ణ రాజపుత్, సునీల్ యాదవ్, మధు సుధన్ నర్సింహ యాదవ్, ఎండీ చున్ను పాషా, మల్లేష్ యాదవ్, తూము కొండల్, జోజమ్మ, బండి సుధ, రజిత, మాధురి, కర్రెమ్మ, మస్తాన్, మైసయ్య యాదవ్, ఎండీ నయూమ్, తూము సచిన్, తోట రాజు,హరీష్ రాయపాటి, సప్పిడి వినీత్, హరి ప్రసాద్, భరత్, శివ గౌడ్, మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# కోటి మహిళలకు కోటి చీరలు

- రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక పండగ వాతావరణం
- పారదర్శకతతో ఇందిరమ్మ చీరల పంపిణీ – కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రితో జిల్లా కలెక్టర్ల సమీక్షా సమావేశం

**తెలుగు వెలుగు కొత్తగూడెం నవంబర్ 19**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనను బలపరచడంలో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సంఘాల ప్రతినిధులతో రాష్ట్రవ్యాప్త వీడియో కాన్ఫరెన్స్ బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేణు నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలకు కోటి చీరల పంపిణీని ప్రారంభించిందని తెలిపి, ఈ కార్యక్రమం తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలవాలని సూచించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులను నియమించాలని, మండల కేంద్రాల్లో ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో చీరల పంపిణీని పండగ వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారు. మహిళల ఆర్థిక పురోగతికి ఆర్టీసీ ఉచిత ప్రయాణం, యూనిఫామ్ కుట్టే బాధ్యతలు, ఇందిరా మహిళా శక్తి బజార్, అమెజాన్‌తో ఒప్పందాలు జరుగుతున్నాయని మహిళలు తయారు చేసే వస్తువులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ సంకల్పమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సెర్ప్ అధనపు డి ఆర్ డి ఓ నీలేష్,డి పి ఓ అనూష, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశ మందిరంలో మహిళా సంఘాల సభ్యులు ముఖ్యమంత్రి ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతతో, సమగ్రమైన ప్రణాళికతో అమలు చేయాలని అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్హత గల మహిళకు చీర అందేలా గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పంపిణీ ప్రక్రియను నిష్పాక్షికంగా అమలు చేయాలని, ఎలాంటి తప్పిదాలు, ఆలస్యాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల్లో భౌతిక ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, రశీదుల యాజమాన్యం పూర్తిగా పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రత్యేక కౌంటర్లు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలతో సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుండి డిసెంబర్ 9 వరకు, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుండి 8 వరకు పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం 'జల్ సంచయ్ %-% జన్ భాగీదారీ' కార్యక్రమంలో జిల్లా సాధించిన జాతీయ అవార్డు సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలను మహిళ సంఘ సభ్యులు సత్కరించారు.

# ప్రకృతి వ్యవసాయం పరమ పవిత్రం రసాయన ఎరువులు తగ్గించాలి ప్రకృతి వ్యవసాయం రైతుకు అండ

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 19**





ప్రకృతి వ్యవసాయం చాలా పవిత్రమైనదని దీంతో ప్రాణకోటి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతారని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అన్నారు. బుధవారం నాడు జహీరాబాద్ లోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో కిసాన్ సమ్మాన్ 21 విడత రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు వాడడం వల్ల పంటలపై దుష్ప్రభావం చూపించడంతోపాటు వాటిని సేవించిన వారు కూడా అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో అధికంగా రసాయన ఎరువులు వాడి పంటలు పండించడం వల్ల జీవకోటిపై దుష్ప్రభావం పడుతుందని ఆయన తెలిపారు. రైతులు రసాయన ఎరువులు ఏమి సంహారక మందులను తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయంలో కృషి, షకీలా సేవలు రైతులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఏ డి ఏ ఒ శ్రీదేవి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవగాహన కల్పించడమే కాకుండా సబ్సిడీ కూడా ఇవ్వడం జరుగుతుంది అని ఆమె పేర్కొన్నారు. నాబార్డ్ డిడిఎం కృష్ణ తేజ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు పశుపోషణ ద్వారా పశు వుల ద్వారా వచ్చే ఎరువులను పంటలకు వేసి ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు నాబార్డు సహాయం అందిస్తుందని ఆయన తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాల చెందిన వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# శీతాకాలంలో రహదారులపై వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు:

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 19:**



జహీరాబాద్ ప్రాంతం లో శీతాకాలం తీవ్రత ఎక్కువగానున్నందున ఉదయం మరియు రాత్రి వేళల్లో పొగమంచు పేరుకు పోవడం వల్ల రహదారులపై ముందు ఉన్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ సమయంలో ప్రమాదాలు జరగకుండా అన్ని వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జహీరాబాద్ రూరల్ యస్.ఐ సూచించారు.

**ద్విచక్ర వాహనదారులు– తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

1. స్పష్టమైన గాజు ఉన్న హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.
2. హై-బీమ్ వాడకండి, లో-బీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలి.
3. వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి.
4. రిఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు వాడుకోవాలి.
5. సడన్ బ్రేకులు వేయకుండా జాగ్రత్త పడాలి ం రోడ్డు తడిగా ఉంటే స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది.
6. టర్నింగ్ అయ్యే ముందు ఇండికేటర్ ఇవ్వాలి.
7. రాత్రి/తెల్లవారుజామున ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, ఈ సమయాల్లో పొగమంచు తీవ్రత ఎక్కువ.
8. గ్లౌవ్స్ తప్పనిసరిగా ధరించాలి చేతులు చల్లబడితే వాహన నియంత్రణ తగ్గుతుంది.

ఫోర్ వీలర్ డ్రైవర్లు %-% జాగ్రత్తలు
1. ఫాగ్ ల్యాంప్స్ లేదా లో-బీమ్ లైట్లు మాత్రమే వాడాలి.
2. వేగం తగ్గించి నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలి.
3. ముందున్న వాహనానికి సాధారణ దూరం కంటే 3%-%4 రెట్లు ఎక్కువ దూరం ఉంచాలి.
4. డిఫాగర్ ఉపయోగించాలి / విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలి.
5. హజర్డ్ లైట్లు విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు వాడాలి.
6. పొగమంచు లేదా కర్వ్ ప్రాంతాల్లో ఓవర్‌టేక్ చేయవద్దు.
7. లైన్ మార్కింగ్‌లు, రోడ్ రిఫ్లెక్టర్లను గమనిస్తూ నడపాలి.
8. వైపర్స్, లైట్లు, బ్రేకులు సరిగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలి.
9. సడన్ బ్రేకులు లేదా మలుపుల వద్ద వేగాన్ని నివారించాలి.

సాధారణ సూచనలు
ముందుగానే ప్రయాణం ప్రారంభించండి తొందరపడొద్దు.
హైవేట్లు శుభ్రంగా ఉంచండి.
రోడ్డు సూచనలు, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి.
విజిబిలిటీ చాలా తక్కువగా ఉంటే, సురక్షిత ప్రదేశంలో ఆగి వేచి ఉండండి.
ప్రజల భద్రతే మా లక్ష్యం.
శీతాకాలంలో రోడ్లపై వాహనదారులు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని జహీరాబాద్ రూరల్ యస్.ఐ. యం.కాశీనాథ్ విజ్ఞప్తి చేశారు.

# కెపిహెచ్బి కాలనీ డివిజన్లో జరిగే బహుళ అంతస్తుల భవన నిర్మాణాల్లో ఉల్లంఘనలు..

- నివాసం పేరిట అనుమతి తీసుకొని అక్రమంగా వాణిజ్య భవనాల నిర్మాణం...
- అధికారుల పనితీరుతో మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి...
- అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం,
- టౌన్ ప్లానింగ్ అవినీతి అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని కెపిహెచ్బి డివిజన్ వసంత నగర్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు విచ్చల విడిగా వెలుస్తున్నాయి. తీసుకున్న అనుమతులకు మించి పూర్తి విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనం నిర్మించినా, రెసిడెన్షియల్ భవనం పేరిట అనుమతి తీసుకొని కమర్షియల్ భవనం నిర్మిస్తున్నా పట్టించుకున్న నాధుడే లేడు. ఇక్కడి ప్రధాన రహదారిలో బహిరంగంగా రెండు చోట్ల పెద్దపెద్ద భవనాలు నిర్మాణ దశలో ఉన్నప్పటికీ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. తాంబూలాలిచ్చేశాం తన్నుకు చావండి అన్నట్లుగా ఉన్నది కూకట్ పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ తీరు. భవన నిర్మాణాలకు, అనుమతులు ఇచ్చేసి ఆ తర్వాత నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేస్తున్నారా? లేదా అన్న అంశాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు అది తమ బాధ్యత కాదని అన్నట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇక్కడి అధికారుల పనితీరు చూస్తే అనుమతుల ప్రకారం సదరు నిర్మాణదారులు భవన నిర్మాణాలు చేపడుతున్నారా లేదా అనేది మచ్చుకైనా కనిపించడం లేదు. కళ్ల ముందే అక్రమ నిర్మాణాలు కనిపిస్తున్నా, అక్రమ కట్టడాలపై ఎవరైన ఫిర్యాదు చేసినా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి.

### నివాసం పేరిట అనుమతి తీసుకొని యదేచ్చగా వాణిజ్య భవనాల నిర్మాణం...

కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని వసంత నగర్ కాలనీ, భగత్ సింగ్ నగర్, సర్దార్ పటేల్ నగర్, గోపాల్ రావు నగర్, ధర్మారెడ్డి కాలనీ ఫేస్ 5 6, 7, 9, కాలనీ లలో అడ్డగోలుగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారుల నుండి దొడ్డిదారిలో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు. నిర్మాణదారుల నుండి అందిన కాడికి దండుకుంటున్న అధికారులు నిర్మాణాల విషయంలో చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో కమర్షియల్ నిర్మాణాలు చేపట్టడంతో సమీప ప్రాంతాల ఆవాసులు ఇబ్బందులు పడుతున్నారు. తమ నివాస ప్రాంతాలలో భద్రత, శాంతి మెరుగైన జీవనశైలిని ఉండాలని కోరుకున్నప్పటికీ గృహ ప్రాంతాలలో వాణిజ్య కార్యకలాపాలు కొన్నిసార్లు పర్యావరణానికి విఘాతం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. నివాస ప్రాంతాలలో వాణిజ్య సంస్థల చట్టవిరుద్ధ కార్యకలాపాలు తరచుగా కాలుష్యం, ట్రాఫిక్, అధిక శబ్దం ఆక్రమణలకు దారితీస్తాయనీ పేర్కొంటున్నారు. రెసిడెన్షియల్ అనుమతుల భవనాల్లో కమర్షియల్ వాటికి ఉపయోగించడం నిబంధనలకు విరుద్ధం అయినప్పటికీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై కాసులకు కక్కుర్తిపడి చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి. కమర్షియల్ భవనాల అనుమతులు తీసుకుంటే ప్రభుత్వానికి భారీగా ఆదాయం కూడా వస్తుంది. కాని, అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు.

### అక్రమ నిర్మాణాల విషయంలో పట్టించుకోని టాస్క్ ఫోర్స్ అధికారులు....


అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఉంటాయి. బస్తీలు, కాలనీల్లో పర్యటిస్తూ అలాంటి నిర్మాణాలు కనిపిస్తే జోనల్ కమిషనర్‌కు తెలియజేయాలి. ఆ తర్వాత వాటిపై చర్యలు తీసుకోవాలి. కానీ ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న కొందరు న్యాక్ ఇంజినీర్లు నోటీసులు ఇచ్చి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణదారుల నుండి వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో సదరు నిర్మాణదారులు స్థానికంగా అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

### స్థానికుల ఫిర్యాదులను బుట్ట దాఖలు చేస్తున్న అధికారులు...

స్థానికంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. నిబంధనలు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై స్థానిక కాలనీవాసులు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికార యంత్రాంగం ఫిర్యాదులను బుట్ట దాఖలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం చొరవ తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# గుంతలు పడ్డ రోడ్లు బాగు చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

- కొత్తగూడెం కార్పొరేషన్లో సమస్యలు పరిష్కరించాలని వినతి
- గుంతలమయమైన రోడ్లను బాగు చేసి, కొత్తగూడెం కార్పొరేషన్లో సమస్యలు పరిష్కరించాలి: సీతాలక్ష్మి





గత మూడు నెలల కాలం నుంచి భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా గుంతలమయమైన రోడ్లను బాగు చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగిందని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి రామవరం గోధుమ వాగు బ్రిడ్జి మీద నిరసన తెలిపారు. పాడైన రోడ్లు బాగు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ మేనేజర్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. (కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో) సీతాలక్ష్మి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికల పార్టీ ఇంచార్జి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రోడ్లు బాగు చేయాలని అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా అధికారుల తీరులో మార్పు రావడం లేదని మండిపడ్డారు. కొత్తగూడెం వ్యాప్తంగా ఎక్కడ గుంతలకు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవన్నారు. తక్షణమే కొత్తగూడెం కార్పొరేషన్ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని, రామవరంలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల పార్కును అభివృద్ధి చేయాలని కోరారు. కార్పొరేషన్ పరిధిలో కోతులు, కుక్కల బెడద తగ్గించాలని తెలిపారు. రామవరం వనమా పార్కు నేమ్ బోర్డును సరి చేయాలని, పర్యవేక్షణ లోపం కారణంగా మరుగున పడ్డ మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ వ్యాప్తంగా పాడయిన చోట స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం తవ్విన సీసీ రోడ్లను తిరిగి నిర్మించి పంపు కనెక్షన్లు ఇవ్వాలన్నారు. మూలనపడ్డ పారిశుద్ధ్య ట్రాలీలకు మరమ్మతులు చేసి వార్డుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ కార్మికులకు ఇవ్వాల్సిన సామాగ్రిని అందజేయాలని తెలియపరిచారు.

ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, మాజీ కౌన్సిలర్లు ప్రసాద్, అంబుల వేణు, తోగరు రాజశేఖర్, తాంద్ర శీను, పల్లపురాజు దూడల కిరణ్, హుస్సేన్, పిల్లి కుమార్, రామిళ్ళ మధు, మునీర్, తమ్మిశెట్టి అశోక్, మద్దెల సుధీర్, వెంకటరమణ, రిజ్వాన్, అజ్మీర విజయ్, బుద్ధి మధుసూదన్ రావు, పేరం సందేశ్, వంటేరు కళ్యాణ్, పూర్ణచందర్ నాయక్, మనోజ్, సిద్దు, అనీష్, హైమద్, అజ్జు, రిజ్జు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య నాయకుల సమావేశం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ టీఆర్పీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.
ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు, పార్టీ బలోపేతం, చేవెళ్ల నియోజకవర్గ కమిటీ, మండల కమిటీలు గ్రామ కమిటీల ఏర్పాటుపై విస్తృత స్థాయిలో చర్చలు నిర్వహించారు.
చేవెళ్ల టీఆర్పీ నాయకుల సూచనలు, సలహాలను సమగ్రంగా స్వీకరించారు.
ఈ సందర్భంలో న్యాయవాది షేక్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ బీసీల ఐకమత్యం కావాలనీ అందరి ఐక్యతతో రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో టీఆర్పీ ముఖ్య నాయకులు జనార్ధన్, శబరి గారి రాజు, ఇంటూరి ఆంజనేయులు, ఊరడి వెంకటేష్, కె. పంటయ్య గౌడ్, కావలి శంకర్, బి. వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా రథోత్సవం







**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 19:**
జహీరాబాద్ సమీపంలోని మునిపల్లి మండలం అంతారం గ్రామంలో జీవన్ముక్త సంస్థానం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రుక్మిణి సమేత పాండురంగ రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో జరిగే ఈ వేడుకలకు అంతారం గ్రామస్థులు కుల మతాలకు అతీతంగా సమిష్టిగా పాల్గొంటారు. ఈ నెల 14 న ప్రారంభమైన ఉత్సవాలు శిఖర ప్రతిష్టాపన, గరుడ సేవ, మహాపూజ కార్యక్రమాలు సోమవారం తో ముగియగా మంగళవారం నాడు శ్రీ రుక్మిణి సమేత పాండురంగస్వామి వారిని రథంలో ఊరేగిస్తూ శోభాయాత్ర నిర్వహించారు. రథానికి ముందు కుంభం ఏర్పాటు చేసి వివిధ రకాల పిండివంటలు, భక్షాలతో నైవేద్యాన్ని సమర్పించారు. రమారమి ఐదు వందల సంవత్సరాల క్రితం వెలసిన ఈ ఆలయంలో నాటినుండి నేటివరకు క్రమం తప్పకుండా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ జీవన్ముక్త సంస్తానాధీషులు శ్రీ జ్ఞానేశ్వర్ మహారాజ్ ( బాలరాజు ) వివరించారు. అంతారం గ్రామంలోని ప్రతి కుటుంబం ఈ ఉత్సవాలలో పాలుపంచుకుంటుందని, ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. మునిపల్లి, సదాశివపేట, సంగారెడ్డి, జహీరాబాద్ ప్రాంతాలనుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి సైతం భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలోని బృందం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొంది. బృందం సభ్యులను శ్రీ జ్ఞానేశ్వర్ మహారాజ్ ఆశీర్వదించారు. రసరమ్య భక్తి పూర్వక భజనలతో కనుల విందుగా రథోత్సవ శోభాయాత్ర జరుగగా, ఉత్సవాలలో వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు హరికథ, విటళేశ్వరుడి భజనలు ప్రవచనాలతో ఆధ్యాత్మిక నెలవుగా మారింది. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు జ్ఞానేశ్వర్ మహారాజ్ వివరించారు.

## శతజయంతికి ఆహ్వానం అదృష్టం బాబా సేవలు చిరస్మరణీయం: ఐశ్వర్యా రాయ్

**తెలుగు వెలుగుపుట్టపర్తి,నవంబర్19**
: సత్యసాయి శతజయంతికి తనను ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నానని నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ పేర్కొన్నారు.. సత్యసాయి బోధనలు ప్రపంచానికి మార్గదర్శనం చేశాయన్నారు.. సత్యసాయి ట్రస్ట్ ఎన్నో విద్యా సంస్థలు పెట్టి పేదలకు ఉచిత విద్య అందిస్తోందని కొనియాడారు. తాజాగా సత్యసాయి శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో ఐశ్వర్యరాయ్ ప్రసంగించారు. ప్రజలకు సత్యసాయి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సత్యసాయి జన్మించి వందేళ్లు గడిచింది. ఆయన భౌతికంగా మనతో లేకపోయినా.. లక్షలాది మంది గుండెల్లో ఎప్పుడూ కొలువై ఉంటారు. బాబా నేర్పిన పాఠాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. సత్యసాయి బాబా ఆచరించిన విధానాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయన్నారు. ఆయన ఎప్పుడూ ఒక మాట చెప్పేవారు. 'నిజమైన నాయకత్వం అంటే భగవంతుడికి, ప్రజలకు సేవ చేయడం' అని వివరించేవారని గుర్తు చేసుకున్నారు. సత్యసాయి ఛారిటీ చేస్తున్న సేవలను కొనియాడుతూ.. ఈ ఛారిటీ ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందుతోందని తెలిపారు. సత్యసాయి ట్రాస్ట్ ద్వారా నెలకొన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వందలాది మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు.

## సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం భూమిపై మనం చూసిన దేవుడు ఆయనే శతజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు

**తెలుగు వెలుగు పుట్టపర్తి,నవంబర్19**
విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన.. మనం చూసిన దైవస్వరూపం సత్యసాయిబాబా అని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో చంద్రబాబు మాట్లాడారు. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్, పలువురుమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. ప్రపంచమంతా ప్రేమను పంచారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. ట్రస్టుకు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగంగా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. సత్యసాయి సిద్ధాంతాన్ని అందరూ అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన సేవా సిద్ధాంతాలను విశేషంగా అభినందించారు. ప్రపంచం చూసిన ప్రత్యక్ష దైవం, ప్రేమ, సేవలకు ప్రతిరూపం శ్రీ సత్యసాయి బాబా. సత్యసాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి బాబా వ్యక్తిత్వంలో ఒక అసాధారణ ఆకర్షణ ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. నాస్తికులని కూడా ఆధ్యాత్మికత వైపు మళ్లించే శక్తి ఆయనలో ఉందని అన్నారు చంద్రబాబు.. 'మానవ సేవే మాధవ సేవ' అనే బాబా సిద్ధాంతమే ప్రపంచానికి నిజమైన సందేశమని సీఎం అన్నారు. సత్యసాయి బాబా ఒకటో తరగతి నుండి పీహెచ్‌డీ వరకు పూర్తిగా ఉచితంగా విద్య అందించి లక్షల్లో విద్యార్థుల భవిష్యత్తును మలిచారని చంద్రబాబు గుర్తుచేశారు. కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, ఆస్పత్రులు, నీటి ప్రాజెక్టులు, సేవా సంస్థలు ద్వారా వేలాది మందికి ప్రాణాధారం అయ్యారని తెలిపారు. భక్తులపై అపారమైన ప్రేమ చూపిన సత్యసాయి బాబా, వారిని ఎల్లప్పుడూ 'బంగారూ' అని పిలిచేవారని సీఎం గుర్తుచేశారు. అది ఆయన హృదయపూర్వక ప్రేమకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. 'సత్యసాయి సిద్ధాంతం అందరూ అర్థం చేసుకోవాలి' సూచించారు.. ప్రపంచమంతా ప్రేమను పంచారు.. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెబుతారని తెలిపారు.. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారిన గుర్తించారు.. ఏకంగా 102 విద్యాలయాలు నెలకొల్పారు.. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారని.. ఏకంగా 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని తెలిపారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..

# మార్కెట్ బైలాకు విరుద్ధంగా లక్ష్మీపురం కూరగాయల మార్కెట్

» తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్



**తెలుగు వెలుగువరంగల్ నవంబర్ 19**
వరంగల్ నగరం లక్ష్మీపురం మాడల్ కూరగాయల మార్కెట్లో జరుగుతున్న దోపిడీని అరికట్టి రైతుల పంటలు సరైన ధర వచ్చే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ కోరారు. తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో.. బుధవారం వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ ని కలిసి మెమోరండాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన కూరగాయ పంటలను మార్కెట్కు తీసుకొస్తే వ్యాపారులు ఇష్టారాజ్యంగా తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ మార్కెట్ బైలాకు విరుద్ధంగా వ్యాపారులే సొంత ఖర్చులకు ఏదో ఒక సందర్భంలో టెండర్ అనే విధాన్ని వారికి వారే ప్రకటించుకొని ఆ రోజు రైతులు తీసుకొచ్చిన కూరగాయ పంటలను తక్కువ ధరకు కొనుగోలు చేయడం జరుగుతుంది. దీని వలన మార్కెట్ కు వచ్చే ఆదాయం, రైతులకు వచ్చే ఆదాయాన్ని కొల్లగొట్టడం జరుగుతుంది దీనిపై 2023లోనే మా సంఘ ఆధ్వర్యంలో ఉన్నత అధికారులకు తెలియజేయగా ఇట్టి టెండర్ను రద్దు చేయడం జరిగింది. ఈ మధ్యకాలంలో మళ్లీ వ్యాపారస్తులు కూరగాయ మార్కెట్లో టెండర్లు అనే విధంగా మళ్లీ వారికి వారే ప్రకటించుకోవడం రైతులు తెచ్చిన పంటకు తక్కువ ధర కొనుగోలు చేయడం, వినియోగదారులకు ఎక్కువ ధరకు అమ్ముకోవడం జరుగుతుంది ఇట్టి విషయాన్ని మార్కెట్ కొద్ది మంది అధికారులు నిర్లక్ష్యం గా వివరిస్తున్నారు అని జిల్లా అదనపు కలెక్టర్ తెలియజేస్తూ మీరు పై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులు స్వేచ్ఛగా పంట అమ్ముకునే విధంగా, మార్కెట్కు ఆదాయం వచ్చే విధంగా చూడాలనే సోమిడీ శ్రీనివాస్ అన్నారు
తక్షణమే వరంగల్ మాడల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ లో కింది డిమాండ్లను అమలు చేయాలి: 1) టెండర్ విధానాన్ని పాటించిన వ్యాపారులు లైసెన్సులను రద్దు చేయాలి, టెండర్లో వచ్చిన లక్షల రూపాయలను మార్కెట్ కార్యాలయానికి జమ చేయాలి, 2) ఇట్టి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి, 3) మార్కెట్లో రైతుల పంటను స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశాలు రైతులకు కల్పించాలి
పై డిమాండ్లను తక్షణమే అమలు చేస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అదనపు కలెక్టర్ ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు ఊరటి హంసల్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బల్లు ఎల్లయ్య రవీందర్ రాజు ఇతరులు పాల్గొన్నారు.

# రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను పరిశీలించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

» రైల్వే యూనిట్ పనుల్లో జాప్యం లేకుండా చూడాలి
» స్థానికులకు అన్యాయం జరగకుండా చూస్తాం
» భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి
» మార్చి నెలలో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ లో పనులు ప్రారంభం
» ఏడాదికి 600 కోచ్ లు ఇక్కడ తయారవుతాయి
» వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 19**
కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ను స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లో జరుగుతున్న పనుల పురోగతి, మౌలిక వసతుల అభివృద్ధి, విభాగాల వారీగా జరుగుతున్న నిర్మాణ కార్యకలాపాలపై రైల్వే అధికారులతో ఎంపీ డాక్టర్ కడియం కావ్య సమీక్షించ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. కాజిపేట కోచ్ ఫ్యాక్టరీ 30 ఏళ్ల కల నెరవేరబోతుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ఇది సాధ్యమైందని, ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. భూములు కోల్పోయిన వారికి అన్యాయం జరగకుండా చూస్తామని అన్నారు. భూ బాధితులతో పాటు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. గతంలో ఇదే అంశంపై కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి కోరనని వెల్లడించారు. రైల్వే యూనిట్ లో స్థానికుల ఉద్యోగాలు కల్పించే అంశంపై పార్లమెంట్ లో సైతం తన గళం వినిపిస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మార్చి నెలలో ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి ఏడాది 600 ల కోచ్ లను ఇక్కడ సిద్ధం చేస్తారని పేర్కొన్నారు. ఏక్కడ పనులు జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు. అనంతరం రైల్వే అధికారులు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నమూనా వివరాలను ఎంపీకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం ఇ ఆనంద్, జిజిఎం మురళీకృష్ణ, డీజీఎం శర్మ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేటలో.. ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు




» 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో..



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 19**
భారతదేశానికి తొలి మహిళా ప్రధానిగా, దేశానికి ఉక్కుమహిళగా పేరొందిన ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని, బుధవారం 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముందుగా.. మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్పోరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడారు. ఇందిరా గాంధీ (19 నవంబర్ 1917 %-% 31 అక్టోబర్ 1984) భారత దేశ చరిత్రలో మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి.,1966 నుండి 1977 వరకు వరుసగా మూడు పర్యాయాలు,1980లో నాలుగోసారి ప్రధానిగా సేవలు., భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె నెహ్రూ మొదటి ప్రధానమంత్రి పదవీకాలంలో, ఆమె జీతం లేకుండా ప్రధానమంత్రికి కార్యదర్శిగా సేవలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆమె జ్ఞాపకార్థం, భారతదేశానికి తొలి మహిళా ప్రధానిగా దేశాన్ని నడిపించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని అన్నారు. ఆమె దేశం కోసం చేసిన విశేష సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మెరుగు రాజయ్య %-% ఏసి డైరెక్టర్,మాచర్ల జయాకర్,
47వ డివిజన్ సీనియర్ నాయకులు మైసారపు సిరిల్ లారెన్స్,కుమ్మరి నీలక్క %-% 62వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు, నర్సింగ్,పొగుల శ్రీనివాస్, బొంద్యాలు,శివరాం, ,రాము,రవీ, ఖైతరాజు, గణేష్,తీర్మాల్, విజయ్, రాజకుమార్,మధు, సుధాకర్.., కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళా సోదరీమణులు పాల్గొని విజయవంతం చేశారు.

# కాశ్మీర్ టూ కన్యాకుమారి సైక్లింగ్ రైడ్ 4000 కిలోమీటర్లు 16 రోజులో..

- వరంగల్ చేరుకున్న నాగరాజు రామారావు





**తెలుగు వెలుగువరంగల్ నవంబర్ 19**
కశ్మీర్ టు కన్యాకుమారి సైక్లింగ్ రైడ్ 4000 కి మీ 16 రోజుల లో పూర్తి చేసి వరంగల్ చేరుకున్న వరంగల్ వాసులు నాగరాజు జిల్లా ఫైర్ అధికారి ములుగు, రామారావు ప్రయివేట్ ఉద్యోగి లకు మన ట్రైసిటీ రైడర్స్ వరంగల్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలుపుతూ.. స్వాగతం పలికారు. వీరు నవంబర్ 1 వ తేదీన శ్రీనగర్ మొదలై నవంబర్ 16 వ తేదీన కన్యాకుమారి చేరు కున్నారు. ఆసియా లో అతి కష్టమైన పెద్దది ఈ సైక్లింగ్ రూట్. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ఫిట్ ఇండియాలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఆఫర్స్ అండ్ స్పోర్ట్స్ వారు ఇండియా లో మొట్ట మొదటిసారిగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైక్లింగ్ ఎక్స్పెడేషన్. ఈ రైట్ ఫర్ యూనిటీ ఇండియా 31 స్టేట్స్ నుంచి దాదాపు 3000 వేల మంది సైక్లిస్ట్ అప్లై చేసుకోగా 150 మందిని ఎంపిక చేశారు. ఈ రైడ్ ఆర్గనైజ్డ్ డేర్ 2 గేర్ వారు రోజుకు దాదాపు 250 కి మీ దూరం ప్రయాణించే విధంగా ప్లాన్ చేశారు. ఈ సాహసం గురించి వారి మాటల్లో కాశ్మీర్ నుంచి ప్రయాణం మొదలు జమ్మూ చేరుకోవడం కాశ్మీర్ అందాలు అదొక అందమైన అనుభూతిని కలిగిస్తుంది. జమ్మూ, దొగ్రా,ఢిల్లీ కి మూడవ రోజు చేరుకొని మరుసటి రోజు గేట్ వే ఆఫ్ ఇండియాగా మీదుగా పింక్ సిటీ జైపూర్ చేరుకొని అక్కడి పింక్ సిటీ అందాలు, వారి వేష ధారణ చూస్తూ ఉదయపూర్ నుండి గోద్రా చేరుకొని మరుసటి రోజు స్టాట్యూ ఆఫ్ యూనిటీ సర్దార్ వల్లభాయ్ పటేల్ సందర్శించడం జరిగింది. అక్కడి నుండి ధోలే, బీడ్ నుంచి మహారాష్ట్ర సోలాపూర్ అక్కడి నుండి కర్ణాటక ఇల్కల్ , సిరా, తమిళనాడు లోని ధర్మపురి, దిండిగల్ నుండి గమ్యస్థానం కన్యాకుమారి చేరుకోవడం జరిగింది. ఈ అవకాశం కల్పించిన కేంద్రప్రభుత్వానికి ధన్యవాదములు. అలాగే మమ్మల్ని ప్రోత్సహించిన వరంగల్ ట్రైసిటీ సైక్లిస్టులు చంద్రశేఖర్ రెడ్డి,రవికుమార్, గోపి, జయరాజు, విద్యాసాగర్ ఇతర మిత్రులకు ధన్యవాదములు తెలిపారు.

# వీరభద్రస్వామికి లక్ష బిల్వార్చన

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 19**
పవిత్ర కార్తిక మాసంను పురస్కరించుకొని భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి లక్ష బిల్వార్చనతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కురవి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు కాసుల మల్లికార్జున్, కాసుల వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కాచిగూడలో వారు మాట్లాడుతూ.. రుద్ర, చండీ హోమాలను భక్తుల సమక్షంలో వేద పండితులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారని



పేర్కొన్నారు. నెల రోజుల పాటు ప్రతి రోజూ స్వామి వారికి సర్వాంగాభిషేకం, ప్రత్యేక పూజలు జరుగుతాయని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

# జిల్లా కలెక్టర్ ను అభినందించిన జిల్లా ఇంచార్జి మంత్రి పొంగిలేటి



» జల సంరక్షణ కేటగిరి- 2 లో అవార్డు స్వీకరించిన కలెక్టర్...

**తెలుగు వెలుగువరంగల్, నవంబర్ 19**
దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి- 2 లో వరంగల్ జిల్లా కు మొదటి స్థానం దక్కిన నేపథ్యం లో డిల్లీ లో నిర్వహించిన కార్యక్రమం లో అవార్డు తో పాటు రూ. కోటి దక్కించుకొని అవార్డు స్వీకరించిన తరుణం లో బుధవారం హైదరాబాద్ లో ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ జిల్లాలో జల సంరక్షణ చర్యలను విజయవంతం గా చేపట్టి రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చారని ప్రశంసించారు. జల వనరుల పరిరక్షణకు మరింత కృషి చేస్తూ ఆదర్శంగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్!

» బీసీ జేఏసీ కో-ఆర్డినేటర్ గుజ్జ సత్యం



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 19**
పార్టీ రహితంగా జరిగే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పరంగా రిజర్వేషన్లు ఎలా ఇస్తారో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బీసీ జేఏసీ కో ఆర్డినేటర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం బీసీలను మోసగించడమే అవుతుందని ఆయన ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వకుండా ఎన్నికలకు వెల్లడం బీసీలను అవమానించడమేనని ఆయన విమర్శించారు. సర్పంచి ఎన్నికలను జడ్పీటీసీ, ఎంపీటీసీలతో పాటు నిర్వహించాలని, లేదా మార్చి వరకు వేచి చూడాలని, అప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఈ నెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో.. హనుమకొండ జిల్లా జూనియర్ బాల బాలికల కబడ్డీ సెలక్షన్ & టోర్నమెంట్



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో నవంబర్ 19**



ధర్మసాగర్, వేలేరు జోన్ సెలక్షన్ నిర్వహించి బాల బాలికల క్రీడాకారులను హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవనీయులు మహమ్మద్ అజీజ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి ఆకుల సారంగపాణి ఆదేశాల మేరకు సెలెక్షన్స్ చేయడం జరిగింది. నవంబర్ 23- 11- 2025 ఆదివారం రోజున ఉదయం 8 గంటలకు జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ వేలేరు లో జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సద్దాం హుస్సేన్ ఆధ్వర్యం వేలేరులో జరుపబడును ఇందులో పాల్గొనే క్రీడాకారులు 31- 12- 2005 (20సంవత్సరాల లోపు) బాలికలు 65కిలోలు, బాలురు 75 కిలోలు 20 సంవత్సరాల వయసు 18-1- 2006 తరువాత ఉండవలెను ఈ నెల 23 న నిర్వహించ బోయే ఈ టోర్నమెంట్ లో సెలెక్ట్ అయిన క్రీడాకారులు అమ్మాయిలు నాగార్జున సాగర్ లో డిసెంబర్ 02 నుండి 04 వరకు, అబ్బాయిలు మహబూబ్ నగర్ డిసెంబర్ 05 నుండి 07 వరకు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని,ఈ సెలక్షన్ కు జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు పిఈటి లు పీడీలు అఫీషియల్స్ అందరూ పాల్గొంటారని సద్దాం హుస్సేన్ తెలిపారు. ఈ సమావేశంలో కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, ప్రధాన కార్యదర్శి ఇట్టబోయన వినయ్, ప్రవీణ్, విజయ్, శ్రీ శైలం కబడ్డీ క్రీడాకారులు పి ఈ టి లు పాల్గొన్నారు. విధిగా ఎస్ ఎస్ సి మెమో, ఆధార్ కార్డు తీసుకురాగలరని కోరారు.

# పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ

**తెలుగు వెలుగు చెన్నై,నవంబర్19**
రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం-కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం కింద 21వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విడుదల చేశారు. దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ. 18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి.
పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైంది. పీఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ. 3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు ఖఓ-ఐఎ÷ూంబె పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

# మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం పురోగతి సాధిస్తుంది

» విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
» విద్యా రంగంలో దేశానికే రోల్ మాడల్ గా తెలంగాణ
» రాష్ట్ర వ్యాప్తంగా యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం
» 200కోట్లతో ఒకే కాంప్లెక్స్ లో 4గురుకులాల ఏర్పాటు







**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 19**
సమాజంలో మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, మహిళల పురోగతినే దేశ పురోగతిగా భావించాలి అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం జఫర్ గడ్ మండలం లోని కస్తూరిభా గాంధీ, ఆదర్శ పాఠశాలకు అలాగే స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ లోని కస్తూరిభా గాంధీ, ఆదర్శ పాఠశాలలకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. 2011లో కేజీబీవీ స్థాపించినప్పటి నుంచి ఈ పాఠశాలకు రోడ్ సౌకర్యం లేకపోవడం బాధాకరమని, ఇది గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ బలోపేతం కోసం పని చేస్తోందని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి గురుకుల పాఠశాలలను ఇంటర్ స్థాయికి అప్‌గ్రేడ్ చేసిన నిర్ణయం వల్ల అనేక మంది విద్యార్థినీలు నాణ్యమైన విద్యను పొందుతున్నారని తెలిపారు. విద్యార్థినిలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని విద్యలో ముందుకు సాగాలని సూచించారు. చదువులో ఇతరులతో పోల్చుకోకుండా స్వీయ పోటీ భావనతో ముందుకు సాగాలని విద్యార్థినులను కోరారు. పేదరికం నుండి బయటపడేందుకు చదువే ప్రధాన మార్గమని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికలు సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్లే బ్యాక్ సొసైటీని ఆదర్శంగా తీసుకుని ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు తన ఎంపీ నిధులతో అవసరమైన సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. మేము సదుపాయాలు కల్పించడం మా బాధ్యత మీరు చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించడం మీ బాధ్యత" అని విద్యార్థులను ఎంపీ ప్రేరేపించారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అమ్మాయిలు చదువుకుంటేనే దేశ అభివృద్ధి వేగవంతమవుతుంది. విద్యతో పాటు కళలను అభివృద్ధి చేసుకోవాలి. విద్యార్థినిలు శారీరకంగా-మానసికంగా దృఢంగా ఉండాలని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి" అని ఎంపీ డాక్టర్ కావ్య అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. చదువుకు మాత్రమే జీవితాలను మార్చే శక్తి ఉందని, చదువుతోనే ఆర్థిక స్వేచ్ఛ, సమాజంలో గౌరవం లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా విద్యా, ఉద్యోగం, ఆర్థిక స్వేచ్ఛ, ఆరోగ్యం తోనే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని అన్నారు. బాలికలు సెల్ ఫోన్, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కేవలం మహిళలు విద్యావంతులు అయితేనే కుటుంబం బాగుపడుతుందని, కుటుంబాన్ని, పిల్లలను సరైన మార్గంలో నడపగలదని పేర్కొన్నారు. అత్యధిక గురుకుల పాఠశాలలతో విద్యా రంగంలో తెలంగాణ దేశానికే రోల్ మాడల్ గా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1600గురుకుల పాఠశాలలో సుమారు 8లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అందులో దాదాపు 5లక్షల మంది బాలికలే ఉన్నారని తెలిపారు. రెండు పర్యాయాలు విద్యా శాఖ మంత్రి గా పని చేశానని అప్పుడు గురుకులాల ఏర్పాటులో బాలికలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చానని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ మాడల్ స్కూల్ లో హాస్టల్ సదుపాయం ఏర్పాటు చేశానని అన్నారు. రాష్ట్రంలో యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 200కోట్ల నిర్మించనున్న ఒక్కో పాఠశాలలో ఒకే కాంప్లెక్స్ లో 4 గురుకులాలు ఉండనున్నాయని తెలిపారు.మన నియోజకవర్గంలో జఫర్ గడ్ మండలం కొన్నాయిచలం వద్ద యాంగ్ ఇండియా స్కూల్ నిర్మించనున్నట్లు తెలిపారు.
రాష్ట్రంలోని గురుకుల విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థులతో పోటీ పడుతూ జేఈఈ, నీట్ వంటి పరీక్షలలో ఉత్తమ ర్యాంక్ లు సాధించి దేశంలోనే ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో సీట్లు సాధిస్తున్నారని అన్నారు. విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు కారకులైన ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే ప్రతీ విద్యార్థిని ఉపాధ్యాయులు తమ స్వంత బిడ్డలుగా చూసుకోవాలని, విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పేదింటి బిడ్డలే అయినా తెలివిలో ఎవరికీ తీసిపోరని వారి నాపుణ్యాన్ని గుర్తించి సరైన శిక్షణ ఇస్తే అద్భుతాలు సృష్టిస్తారని కొనియాడారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని 7కస్తూరిభా గాంధీ పాఠశాలలో వసతుల కల్పనకు 6 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. జఫర్ గడ్ కస్తూరిభా గాంధీ, ఆదర్శ పాఠశాలలో ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు, ఇప్పుడు ఈజీఎస్ నిధులు 21లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే టాయిలెట్స్, బాత్రూం, ఇతర మౌలిక వసతుల కల్పనకు 41లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే పాఠశాలలో క్రీడా మైదానం ఏర్పాటుకు, సంప్ నిర్మాణానికి, తరగతి గదుల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. స్టేషన్ ఘనపూర్ కస్తూరిభా గాంధీ, ఆదర్శ పాఠశాలలకు 28లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి లో భాగంగా కోటి రూపాయలతో జఫర్ గడ్ ప్రధాన రహదారి నుండి కస్తూరిభా గాంధీ పాఠశాల వరకు సిసి రోడ్డు నిర్మాణంతో పాటు లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మంజూరు అయిన 45 లక్షలతో పనులు జరుగుతున్నాయని అన్నారు. వాటితో పాటు టాయిలెట్స్, బాత్రూం, సంప్, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి మరో కోటి రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మొత్తం సుమారు 3కోట్లతో కస్తూరిభా గాంధీ, మాడల్ స్కూల్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తన్నాని తెలిపారు. పోలీస్ అధికారులు ఈ ప్రాంతాన్ని సెక్యూరిటీ జోన్ గా పరిగణించి రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, విద్యా శాఖ అధికారులు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ వారి సహకారంతో కుట్టు శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 19**





హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని కక్కిరాలపల్లె గ్రామాల్లో ఇచ్చిన హామీ మేరకు, కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన పలువురు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తానని చెప్పిన వాగ్దానాన్ని నేడు అమలు చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. రోటరీ క్లబ్ వారి సహకారంతో మొత్తం 10 కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. కక్కిరాలపల్లె గ్రామాల్లో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడం ఆనందకరమని చెప్పారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రోటరీ క్లబ్ సహకారంతో 10 కుట్టు మిషన్లను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాభివృద్ధి, గ్రామాభివృద్ధికి దోహదం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాల పురోగతికి కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు.అలాగే రోటరీ క్లబ్ సహాయంతో వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్యార్థులకు బంక్ బెడ్స్, పిల్లలకు ఆట వస్తువులు తదితర వంటివి రోటరీ ద్వారా చేయూతనందించామన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు కోరే చంద్రమౌళి, గణేష్ కుమార్, హరినాథ్, కుమారస్వామి తో పాటు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 19**





హనుమకొండ అర్ట్స్ సైన్స్ కళాశాల గ్రౌండ్స్ లో ఈటీవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక దీపోత్సవం కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణితో కలిసి వరంగల్ ఎంపీ డా. కడియం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉన్న ఈ కార్తీక దీపోత్సవం గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాబా బోధనలు మార్గదర్శనం చేశాయి

**తెలుగు వెలుగు పుట్టపర్తి,నవంబర్19**
సత్యసాయి బాబా బోధనలు నాలో ఎంతో ప్రేరణను ఇచ్చాయని.. ఐదేళ్ల వయస్సులో ఉన్నప్పుడు తన వెంట్రుకలు సత్యసాయిలా ఉన్నాయనే వారని మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తెలిపారు.. తమ మదిలో ఎన్నో ప్రశ్నలకు బాబా దగ్గర సమాధానాలు దొరికాయన్నారు.. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో సచిన్ మాట్లాడారు. బాబా బోధనలు తనను మార్గదర్శనం చేశాయని.. బాబా ఆశీస్సులతో జీవితంలో ఎన్నో సాధించానని చెప్పుకొచ్చారు. ప్రజలను ఎప్పుడు జడ్జ్ చేయొద్దని వారిని అర్థం చేసుకోవాలని బాబా నాతో చెప్పారు. దీని వల్ల చాలా సమస్యలు తొలగిపోతాయన్నారని గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ నాటి రోజులను సచిన్ గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ ఆడుతున్నప్పుడు తాను ఎంతో భావోద్వేగంగా ఉండేవాడినన్నారు.

## మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులే..!

» వరంగల్ చేరుకున్న సిపిఐ బస్సు జాత
» నగరంలో సీపీఐ ఆద్వర్యంలో భారీ బైక్ ర్యాలీ
» సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు





**తెలుగు వెలుగువరంగల్ నవంబర్ 19**
దేశంలో రానున్న రోజులలో మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. సీపీఐ శతవసంతాల సందర్భంగా జోటేఘాట్ నుండి ప్రారంభమైన సీపీఐ బస్సు జాత బుధవారం వరంగల్ జిల్లాలోకి ప్రవేశించింది. ఈ బస్సు జాత బృందం గా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ రాష్ట్ర సమితి సభ్యులు మారుపాక అనిల్ మణికంఠ రెడ్డి మణికంఠ రెడ్డి ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ మరియు వారి బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని ములుగు రోడ్ నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా అద్యక్షతన పోచమ్మ మైదాన్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల దేశంలో అనేక రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఓడించడంలో చతికిల పడిందని అన్నారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టులు పురోగమిస్తున్నారని అన్నారు. భారత దేశంలో మావోయిస్టులు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం అన్న తమ పంథాను వీడి ప్రజాస్వామ్య ఉద్యమాలలో కమ్యూనిస్టులతో కలిసి రావాలని అన్నారు. దేశంలో చీలిపోయిన కమ్యూనిస్టులు సైతం ఏకం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు పెరిగి పోతున్నాయని, రూపాయి పతనంతో మరింత ఆర్థిక మాంద్యం ఏర్పడిందని అన్నారు.ఈ క్రమంలో ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని, దేశంలో మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయంగా నిలిచారని అన్నారు. మావోయిస్టులు సైతం తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారము అన్న భావనను వీడి కమ్యూనిస్టులతో కలిసి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శిలు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి అక్క పెల్లి రమేష్ బుస్స రవీంధర్ సంఘీ ఏలేందర్ తోట చంద్రకళ కందిక చెన్నకేశవులు వీరగోని శంకరయ్య జిల్లా సమితి సభ్యులు ఓర్సు రాజు, ల్యాదెళ్ల శరత్, ఎండి అక్బర్ పాషా, సుంకరి భవాని, యాకాంబ్ర చారి ,తాళ్లపల్లి రాహేలా, తాళ్లపల్లి జాన్ పాల్ జన్ను రవి, పరికరాల రమేష్, సుధీర్, చిట్యాల సువర్ణ, ఇనుగాల శ్వేత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డ్రీమ్ బిగ్ - డాక్టర్ టు డైరెక్టర్ బిగ్ బాస్ ఆడియో & వీడియో లాంచ్ కార్యక్రమం






**తెలుగు వెలుగుహనుమకొండ, నవంబర్ 19**
ఎర్రగట్టు లోని క్యూరీయో కార్నర్ ప్రైవేట్ థియేటర్ లో డ్రీమ్ బిగ్ - డాక్టర్ టు డైరెక్టర్ బిగ్ బాస్ డాన్స్ సాంగ్ ఆడియో & వీడియో లాంచ్ కార్యక్రమం జరిగింది. ఫిజియోథెరపిస్టు నుండి దర్శకుడిగా మారిన డా. ఆర్. రామకృష్ణ (పిటి) ఈ స్పెషల్ డాన్స్ సాంగ్, ఆయనకు బిగ్ బాస్ పై ఉన్న అపారమైన అభిమానాన్ని ప్రతిబింబిస్తూ అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రధాన అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామకృష్ణ ఒక ప్రొఫెషన్‌లో ఉన్నప్పటికీ, డైరెక్టర్ కావాలనే సంకల్పాన్ని కొనసాగించడాన్ని నేను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన వారు దీపక్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, కోల రాజేందర్, అలాగే కార్యక్రమానికి విచ్చేసిన ఫిజియోథెరపిస్టు అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ డా. రామకృష్ణ పెరుమాండ్ల, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. రాము వొడితెల, ఈ కార్యక్రమంలో డా. వంశీ కృష్ణ, డా. సంపత్, డా. శివరామకృష్ణ, డా. సురేశ్, డా. ప్రకాష్, డా. క్రాంతి కుమార్, డా. రాజమోహన్, అలాగే ఇతర ఆత్మీయ అతిథులు అందరూ పాల్గొని, తమ ఆశీర్వాదాలు, మద్దతుతో ఈ స్ఫూర్తిదాయక క్షణాన్ని మరింత ప్రత్యేకంగా మార్చారు.

## ఒంటరి వాళ్ళమని బాధపడొద్దు

» స్వయంకృషి మహిళా సొసైటీ ఆధ్వర్యంలోని వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు
» వృద్ధుల, తల్లిదండ్రుల సంక్షేమం చట్టము,2007 పై అవగాహన
» హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరోసా







**తెలుగు వెలుగువరంగల్, నవంబర్ 19**
వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు అవసరమైన లీగల్ సర్వీసెస్ అందిస్తామని, పిల్లలు వదిలేసినంత మాత్రాన ఒంటరితనంగా ఉండొద్దని, వీరికి సమాజం అండగా ఉంటుందని న్యాయమూర్తి- చైర్మన్ అయిన డా. కే. పట్టాభి రామారావు అన్నారు. బుధవారం వృద్ధుల, తల్లిదండ్రుల సంక్షేమ చట్టం, 2007 వారోత్సవాలలో భాగంగా.., స్వయంకృషి మహిళా సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగినది. ఈ కార్యక్రంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి- చైర్మన్ అయిన డా, కే. పట్టాభి రామారావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, హనుమకొండ మాట్లాడుతూ.. వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు అవసరమైన లీగల్ సర్వీసెస్ అందిస్తామని, పిల్లలు వదిలేసినంత మాత్రాన ఒంటరితనంగా భావించవద్దని, వారికి సమాజం అండగా ఉంటుందని తెలిపారు. ఆధార్ కార్డు లేనివారికి, ఇప్పించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. సమస్యలు ఏవైనా ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థని సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణి చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ జి. రామలింగం, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి- కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ -హనుమకొండ, సంస్థ ప్రతినిధి అనిత రెడ్డి, కాకతీయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్, వృద్ధాశ్రమం చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

# కగార్ ఎన్ కౌంటర్ లపై న్యాయ విచారణ జరపాలి

- సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించాలి
- మావోయిస్టులు కూడా పంథా మార్చుకోవాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 19**

కగార్ ఆపరేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న మావోయిస్టుల ఎన్ కౌంటర్ లన్నింటిపైనా న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ తో కలిసి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. కగార్ ఎన్ కౌంటర్ లపై అనేక అనుమానాలు ఉన్నాయని, మావోయిస్టుల ఎన్ కౌంటర్ లను స్వయంగా సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. మావోయిస్టులను కోర్టుకు సరెండర్ చేయకుండా టెర్రరిస్టుల మాదిరిగా కేంద్ర ప్రభుత్వం బావించడం సరికాదని అన్నారు. అలాగే మావోయిస్టులు కూడా పునరాలోచన చేయాలని, తమ పంథాను మార్చుకోవాలని కోరారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధ్యం కాదని ఇప్పటికే కొందరు బయటికి వచ్చారని, మిగిలిన వారు కూడా తమ పంథాను మార్చుకొని కమ్యూనిస్టులతో కలిసి రావాలని కోరారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం నరహంతక పాలన సాగిస్తున్నదని, కేవలం కార్పొరేట్, పెట్టుబడిదారీ శక్తుల కోసమే పని చేస్తున్నదని అన్నారు. ఇటీవల ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసీకి చెందిన రూ. 33వేల కోట్లను ఆదానీ గ్రూపులో పెట్టుబడి పెట్టడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ప్రజలు సంక్షేమాన్ని విస్మరించి పాలన చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడేందుకు వామపక్ష ప్రజాతంత్ర శక్తులు బల పడాలని అన్నారు. అందుకోసం కమ్యూనిస్టులతో మావోయిస్టులు కూడా కలిసి రావాలని కోరారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్ష పార్టీలను ముఖ్యమంత్రి డిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇందుకు బాధ్యత వహించాలని, కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ.. వచ్చే డిసెంబర్ 26 నాటికి సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ బస్సు జాతాలను నిర్వహిస్తున్నదని చెప్పారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే వందేళ్ల సభకు వేలాదిగా తరలి రావాలని ప్రజలను కోరారు. గడిచిన వందేళ్ల కాలంలో సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందని, దున్నువాడికి భూమి కావాలని, కార్మిక, రైతాంగ, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిందని చెప్పారు. మారిన కాలంలో బూర్జువా పార్టీలు నోట్లతో ఓట్లు కొనుగోలు చేస్తూ గద్దె నెక్కుతున్నాయని, ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండా సీపీఐ చట్ట సభలలో, బయటా తన గొంతు వినిపిస్తూ పేదల పక్షాన నిలిచిందని అన్నారు. రానున్న రోజులలో ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకమై ఈ బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా నిలబడాలని, అందుకు ప్రజలంతా కమ్యూనిస్టులతో కలిసి నడువాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యదర్శి సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మారుపాక అనిల్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్,ఎన్.అశోక్ స్టాలిన్,మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, ఎదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, మాలోతు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులే..

- వరంగల్ చేరుకున్న సిపిఐ బస్సు యాత్ర
- నగరంలో సీపీఐ ఆద్వర్యంలో భారీ బైక్ ర్యాలీ
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 19**

దేశంలో రానున్న రోజులలో మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. సీపీఐ శతవసంతాల సందర్భంగా జోటేఘాట్ నుండి ప్రారంభమైన సీపీఐ బస్సు యాత్ర బుధవారం వరంగల్ జిల్లాలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా నగరంలోని ములుగు రోడ్ నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా అద్యక్షతన పోచమ్మ మైదాన్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల దేశంలో అనేక రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఓడించడంలో చతికిల పడిందని అన్నారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టులు పురోగమిస్తున్నారని అన్నారు. భారత దేశంలో మావోయిస్టులు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం అన్న తమ పంథాను వీడి ప్రజాస్వామ్య ఉద్యమాలలో కమ్యూనిస్టులతో కలిసి రావాలని అన్నారు.దేశంలో చీలిపోయిన కమ్యూనిస్టులు సైతం ఏకం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు పెరిగి పోతున్నాయని, రూపాయి పతనంతో మరింత ఆర్థిక మాంద్యం ఏర్పడిందని అన్నారు.ఈ క్రమంలో ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని, దేశంలో మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయంగా నిలిచారని అన్నారు. మావోయిస్టులు సైతం తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారము అన్న భావనను వీడి కమ్యూనిస్టులతో కలిసి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శిలు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 19**

కాంగ్రెస్ పార్టీ పరంగా ఇచ్చే బీసీ రిజర్వేషన్ల బిక్షను బీసీ సమాజం అంగీకరించబోదని, బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, లేనిపక్షంలో కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలను ప్రజా క్షేత్రంలో దోషులుగా నిలబెడతామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడుతూ.. కేబినెట్ సమావేశంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని, బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా కాకుండా పార్టీ పరంగా ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటనను రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడకపోతే రాష్ట్రంలో అగ్గిపుట్టిస్తామని తీవ్రంగా హెచ్చరించారు. పార్టీ గుర్తులు లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలలో 42 శాతం మేరకు పార్టీ పరంగా ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని, పార్టీ పరంగా ఒకవేళ ఇవ్వాలనుకుంటే తెలంగాణలో జరిగిన కులగణన ఆధారంగా 60 శాతమైన ఇస్తామని ప్రకటించాలన్నారు.

## జూబ్లీహిల్స్ దెబ్బకు బిల్లా, రంగాలు జిల్లాలు తిరుగుతున్నారు!

- సీసీఐ ఎవరి ఆధీనంలో ఉన్నదో తెలియని అజ్ఞాని హరీష్ రావు
- స్థానిక సంస్థల నేపథ్యంలో మళ్లీ ప్రజలు, రైతులు అంటూ మొసలి కన్నీరు కారుస్తున్న కేటీఆర్, హరీష్ రావు
- రూ. 600 కోట్ల అవినీతి చేశాడన్న కవిత ఆరోపణలకు హరీష్ రావు సమాధానం చెప్పాలి
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు




**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 19**

హనుమకొండ డిసిసి భవన్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గం శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ..

సంక్రాంతికి గంగిరెద్దులు ఆడుకోవడం తెలుగు సంప్రదాయం, కానీ ఈ సారి ముందుగానే నాయకులు వచ్చారు. కవిత ఇచ్చే స్ట్రోక్ లకు హరీష్ రావు కోమాలోకి వెళ్లారు. సిసిఎల్ ఎవరి పరిధిలో ఉందో కనీస అవగాహన లేని వ్యక్తి హరీష్ రావు అని, సిసిఐ తో చర్చలకు ముఖ్యమంత్రి ఉన్నారనే విషయం తెలిసి కపట వేషాలు వేశారన్నారు.

గతంలో తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులను రెచ్చగొట్టి వారి చావులకు కారణం అయింది హరీష్ రావు, కేసీఆర్ కాదా, మళ్లీ ఇప్పుడు రైతులను రెచ్చగొట్టి తెలంగాణ రాష్ట్రంలో రైతులని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

మంగళవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం సిసిఐతో చర్చలు జరిపి బుధవారం నుంచి పత్తి కొనుగులు ప్రారంభించిందని, ఉనికిని చాటే ప్రక్రియలో బాగమే నిన్నటి హరీష్ రావు పర్యటన అని ఎద్దేవా చేశారు. బీజేపీ పార్టీకి లోపాయికారిగా పనిచేసే హరీశ్ రావు బీజేపీ ని విమర్శించడం అంటే బిఆర్ఎస్ పార్టీని ముంచడమే అని స్వయానా కవిత అంటుంది. హరీష్ రావు నువ్వు కవిత మాటలకు సమాధానం చెప్పు అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దెబ్బకు మీ పరిస్థితి ఏంటో తెలంగాణ రాష్ట్రం చూసింది. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయనే నేపథ్యంలో బిల్లా రంగాల మాదిరి ఒకరు ఆదిలాబాద్ అని ఇంకొకరు వరంగల్ పట్టుకుని తిరుగుతున్నారన్నారు.

ప్రభుత్వం ఏర్పడిన 2 ఏళ్లలో 70% పనులను పూర్తి చేశాం, హరీష్ రావు వెంట తోడు దొంగల మాదిరి స్థానిక నాయకులు నలుగురు ఉన్నారని, వాళ్ల హయాంల్ వరంగల్ నగరంలో చేసిన అరాచకాలు అన్నీ ప్రజలకు తెలుసన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో గూండాలు రౌడీలు పోయి వైట్ కలర్ రౌడీలను తయారు చేశారు. వేల కోట్ల ఖర్చుతో మీ హంగు ఆర్భాటాలకు గల రాబడి ఏంటిది..?? మీ వ్యాపారాలు ఏంటో ప్రజలకు చెప్పండి, ఎన్నికల్లో ఖర్చు చేసే ధనం ఎక్కడి నుంచి వస్తుంది.

దౌర్జన్యాలు, దోపిడీలు, దోచుకు తినడం ఇవే మీ ప్రధాన వృత్తులు అందుకే మిమ్మల్ని వైట్ కలర్ రౌడీలు అంటున్నామని చెప్పారు.

మిత్రుడు వినయ భాస్కర్ కి ఈ దోచుకోవడాలు, దోపిడీ తగ్గించండని, ప్రజల ఉసురు తగులుతుంది జాగ్రత్త అని సూచించారు.

హరీశ్ రావు 600 కోట్ల రూపాయలను అప్పనంగా దవాఖానా పేరుతో దోచుకున్నాడని సొంత పార్టీ, సొంత కుటుంబ సభ్యులే ఆరోపిస్తున్నారు. గతంలో సైకిల్ లో తిరిగే హరీశ్ రావు, కేటీ ఆర్, సంతోష్ రావు లకు ఇన్ని వేల కోట్లు ఎలా వచ్చాయి. 2004 నుంచి మా ఐటీ అంచనాలు చూపిస్తాం, మీ అంచనాలు చూపించండి చాలు అని తెలిపారు.

మీకు పేపర్లు ఎలా వచ్చాయి, టీవీ ఛానెల్ ఎలా వచ్చాయి ప్రజలకు చెప్పండి. రైతులారా ఈ కపట సూత్రదారులను నమ్మి మోసపోకండన్నారు.

హరీష్ రావు కి సూటిగా ప్రశ్నిస్తున్నా.. 8% వడ్డీ తో అప్పు ఇచ్చే వెసులుబాటు ఉన్నప్పుడు 11% ఎందుకు తెచ్చారు చెప్పండి.

అప్పనంగా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీరు తెచ్చిన అప్పులకు వడ్డీ రేటూ తగ్గించండని మా ముఖ్యమంత్రి ప్రాధేయ పడుతున్నారన్నారు.ఈ సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో ప్రధాని మోడీకి ఘనస్వాగతం

- స్వాగతించిన సిఎం చంద్రబాబు, డిప్యూటి పవన్
- సత్యసాయితో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న మోడీ

**తెలుగు వెలుగు పుట్టపర్తి,నవంబర్19**

ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం మరోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చారు.. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి మహా సమాధిని దర్శించుకుని నివాళులర్పించారు.. అయితే, తన పర్యటనకు ముందు.. తన పుట్టపర్తి టూర్‌పై ఎక్స్‌లో పోస్ట్ చేశారు ప్రధాని నరేంద్ర మోడీ.. తనకు సత్యసాయితో ఉన్న అనుబంధాన్ని.. ఆయన సేవలను కొనియాడుతూ.. గతంలో తాను సత్యసాయిని కలిసిన ఫొటోలను షేర్ చేశారు.. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి ఆంధప్రదేశ్‌లోని నా సోదర సోదరీమణులలో ఒకరిగా ఉండటానికి ఎదురుచూస్తున్నాను. సమాజ సేవ, ఆధ్యాత్మిక మేల్కొలుపు కోసం ఆయన జీవితం, చేసిన ప్రయత్నాలు తరతరాలకు మార్గదర్శకంగా ఉంటాయి. ఆయనతో సంభాషించడానికి మరియు ఆయన నుండి నేర్చుకోవడానికి కొన్ని సంవత్సరాలు నాకు వివిధ అవకాశాలు లభించాయని అంటూ ఎక్స్‌లో పేర్కొన్నారు ప్రధాని మోడీ.. ఇక, మా సంభాషణల నుండి కొన్ని దృశ్యాలు ఇక్కడ ఉన్నాయి అంటూ.. సత్యసాయి బాబాను గతంలో కలిసిన కొన్ని చిత్రాలను ఎక్స్‌లో పంచుకున్నారు..

## విరాళరూపంలో 415 కోట్లు వసూలు

- అక్రమంగా నిధులు సమీకరించినట్లు ఆరోపణలు
- కస్టడీకి అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు చైర్మన్ సిద్ధిక్
- విచారణలో పలు కీలక ఆధారాల సేకరణ

**తెలుగు వెలుగు న్యూఢిల్లీ,నవంబర్19**

అల్ ఫలాహ్ గ్రూపు చైర్మన్ జావద్ అహ్మద్ సిద్ధిక్‌కు విరాళాల రూపంలో 415 కోట్లు అందినట్లు ఈడీ పేర్కొన్నది. తన ట్రస్టుకు చెందిన విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల నుంచి అక్రమ రీతిలో ఆ నిధులను సమీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గల్ఫ్‌లో ఫ్యామిలీ సభ్యులు స్థిరపడడం వల్ల అక్కడికి పారిపోయే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలిసింది. ఫరీదాబాద్‌లో రోజంతా జరిగిన తనిఖీల తర్వాత అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు చైర్మన్ సిద్ధిక్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. ఈనెల 10వ తేదీన జరిగిన ఎర్రకోట కారు పేలుడు ఘటనతో వర్సిటీకి లింకు ఉన్న కారణంగా ఆ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. 13 రోజుల పాటు ఈడీ కస్టడీకి ఆయన్ను అప్పగించారు. తప్పుడు అక్రెడిటేషన్, గుర్తింపు చూపిస్తూ విద్యార్థులు, పేరెంట్స్ నుంచి ఆ వర్సిటీ భారీగా వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ రూపంలోనే 415 కోట్లు సేకరించినట్లు తెలుస్తున్నది. పరారీ అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అతన్ని కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ఈడీ పేర్కొన్నది. 1990 నుంచి అల్ ఫలాహ్ వర్సిటీ అంచలంచెలుగా ఎదిగిందని, ఇప్పుడు ఓ పెద్ద విద్యాసంస్థగా మారినట్లు తెలిపింది. అల్-ఫలా యూనివర్సిటీపై మంగళవారం ఈడీ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యూనివర్సిటీ తప్పుడు అక్రిడిటేషన్ ఆధారంగా విద్యార్థుల నుంచి మొత్తం రూ.415.10 కోట్లు వసూలుచేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపినట్లు గుర్తించామన్నారు. ఎటువంటి గుర్తింపు లేకుండానే విశ్వవిద్యాలయాన్ని నిర్వహిస్తూ.. ఫీజులు వసూలుచేస్తున్నట్లు ఆరోపించారు. విశ్వవిద్యాలయానికి చెందిన ప్రధాన కార్యాలయంతో పాటు సంస్థ ట్రస్టీల ప్రాంగణంలో దాడుల అనంతరం మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు విశ్వవిద్యాలయం చైర్మన్ జావెద్ అహ్మద్ సిద్ధిఖీని అరెస్టు చేసి ప్రశ్నిస్తున్నారు. సోదాల్లో రూ.48 లక్షలకు పైగా నగదు, డిజిటల్ పరికరాలు, డాక్యుమెంటరీ ఆధారాలు లభ్యమైనట్లు తెలిపారు. 2014-15 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరాల వరకు ఉన్న విశ్వవిద్యాలయ ఆదాయ పన్ను రిటర్నులలో ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపిస్తున్నట్లు గుర్తించారు. అక్రమంగా సంపాదిస్తున్న ఈ నిధులను ఎక్కడికి మళ్లిస్తున్నారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇటీవల ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేధించిన సంగతి తెలిసిందే. మాడ్యూల్‌లోని వ్యక్తులకు ఈ యూనివర్సిటీతో సంబంధాలు ఉన్నట్లు బయటపడింది. దీంతో దీని పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. మాడ్యూల్‌తో సంబంధాలు బయటపడిన తర్వాత ఇండియన్ యూనివర్సిటీల సంఘం అల్-ఫలా విశ్వవిద్యాలయం సభ్యత్వాన్ని రద్దు చేసింది. ఈక్రమంలో ఢిల్లీ పోలీసులు యూనివర్సిటీలపై రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఫోర్జరీ, మోసం పేరిట ఇవి నమోదయ్యాయి.

## ప్రజలకు అవసరమైన ప్రతి చోట మౌలిక వసతులు కల్పించడమే నా ప్రధాన లక్ష్యం

- విలీన గ్రామాల అభివృద్దే ద్వేయంగా ప్రతి డివిజన్ లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేస్తాం





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 19**

ప్రజలకు అవసరమైన ప్రతి చోట మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని చింతగట్టు గ్రామ స్మశాన వాటికలో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు కోసం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రూ. 18 లక్షల రూపాయల నిధులతో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. తొలుత కాంగ్రెస్ శ్రేణులు గ్రామస్తులు ఎమ్మెల్యేని గజామాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామం లోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ గ్రామంలోని పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన ప్రతి చోట మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. స్మశాన వాటికలు కూడా ప్రజా జీవనంలో ఒక ముఖ్యమైన భాగం. ఇక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీరు, విద్యుత్, కూర్చునే సదుపాయం, షెడ్లు, టాయిలెట్లు వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తాం. ఈ రోజు 17 లక్షల రూపాయల నిధులతో ప్రారంభించిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం. ప్రజల సమస్యలు విని పరిష్కరించడం నా బాధ్యత. మీ అందరి ఆశీర్వాదాలతో మరింత అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తాను" అని అన్నారు. ప్రజల అవసరాలు, సమస్యలను సకాలంలో పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. చింతగట్టు గ్రామ స్మశానవాటికలో శుభ్రత, వెలుతురు, నీటి సదుపాయం, సమావేశ శాల తదితర మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలకు గౌరవప్రదమైన అంతిమక్రియల నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా త్వరితగతిన పనులు పూర్తి చేస్తాము. అభివృద్ధి అన్నది పట్టణం%-%గ్రామం తేడా లేకుండా ప్రతి ఇంటికీ చేరే వరకు మా కృషి కొనసాగుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

- చెవిరెడ్డి ఆస్తుల జప్తునకు ఆదేశం

**తెలుగు వెలుగు అమరావతి,నవంబర్19**

వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ స్కామ్‌లో నిందితుల ఆస్తుల జప్తు పక్రియ కొనసాగుతోంది. ఈక్రమంలో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ ఆస్తుల జప్తునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డి పేరిట ఉన్న ఆస్తుల జప్తునకు ఆదేశాలిచ్చింది. కేవీఎస్ ఇన్‌ఫ్రా ఎండీ చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న ఆస్తుల జప్తునకు ఆదేశాలు జారీ చేసింది. చెవిరెడ్డి కుటుంబం అక్రమంగా, కమిషన్ల ద్వారా భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు సిట్ గుర్తించింది. రూ.54.87 కోట్లను నల్లధనంగా మార్చినట్లు తేల్చింది. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని పలు ఆస్తుల జప్తునకు ఆదేశించింది.

# ఇల్లందకుంట మండల కేంద్రంలో స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 19**
బుధవారం రోజున దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ గారి ఆదేశాల మేరకు, ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ**
ఇందిరా గాంధీ స్వాతంత్ర్య పోరాటం మొదలు భారత ప్రధాని వరకు దేశానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకురాలు అని అన్నారు.
ఇందిరా గాంధీ ప్రధానిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ ప్రగతికి బాటలు వేశారని అన్నారు.
ప్రధానంగా ఈమె హయంలో రాజభరణాల రద్దు, గరీబీ హటావో, 20 సూత్రాల కార్యక్రమం, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచన, 1971 పాకిస్తాన్తో యుద్ధంలో గెలుపు మొదలగు సంఘటనల వల్ల ప్రజాదరణ పొన్నారని అన్నారు.
ఇందిరా గాంధీ నవంబర్ 19, 1917 నుంచి అక్టోబర్ 31, 1984 వరకు భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి. ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా మన దేశానికి గొప్ప సేవలు అందించిన ఘనత ఆమెది అని తెలిపారు.
ఇందిరా గాంధీ గారి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు, ఆ మహా నాయకురాలి ఆదర్శంతో నేటి తరం ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, మార్కెట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, పెద్ది శివ కుమార్, కల్లెం సత్యనారాయణ రెడ్డి, జిల్లెల తిరుపతి రెడ్డి, గోడిషాల పరమేశ్వర్, గోలి కిరణ్, బొమ్మ శ్రీనివాస్, కిషన్ రెడ్డి, మూడెత్తుల మల్లేశం, గోపాల్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మీస రాజయ్య, గురుకుంట్ల స్వామి, బండి మల్లయ్య, బైరెడ్డి కొండాల్ రెడ్డి, మర్రి వీరారెడ్డి, గడ్డి శ్రీనివాస్, తోడేటి కిషన్, మ్యాడద తిరుపతి రెడ్డి, మేకల సురేష్, మూడెడ్ల రమేష్, గొడుగు మానస, ఆరే రమేష్ రెడ్డి, గైకోటి రాజు, మంకు ఐలయ్య, భోగం పృథ్వీ, గుండారపు సాయి, గూడెపు ఓదేలు, మానసాని రవి, పెద్ది అభిలాష్, మరపెల్లి వంశీ, జక్కు కుమార్, రేణుకుంట్ల రవీందర్, కంచర్ల రవి, రాజేశం, జలేందర్ రెడ్డి, తాడేం దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు మహిళా ఇందిరమ్మ...

**– మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు**
**– రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 19:**



మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు చేసిన ఉక్కు మహిళా ఇందిరమ్మ అని రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్ అన్నారు. గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దూళికట్ట సతీష్ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్బంగా వారి చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఉక్కు మహిళా ఇందిరమ్మ పేద ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ బొమ్మ నిర్వాహకుడు రవి నీ క్షేమించాలి...

**– అని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ**
**– తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి గవర్నమెంట్ కి విజ్ఞప్తి**



**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్ నవంబర్ 19**
ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి చేసింది తప్పు అయినందున పెద్ద మనసు చేసుకుని సినిమా ఇండస్ట్రీ వాళ్ళు అధికార ప్రభుత్వాం ఒక్క స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చి ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి నీ వదిలేయాలి అని మాట్లాడారు ఇమ్మడి రవి నీ పట్టుకున్నందుకు హైదరాబాద్ సి. పి సజ్జనార్ కి. సి. వి ఆనంద్ ని తెలంగాణ ప్రజలు చాలా అభినందిస్తున్నారు. అని అన్నారు ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి నీ పట్టుకున్నట్టే మూవీ రూల్స్ నిర్వాహకుడు నీ కూడా పట్టుకోవాలి అని అన్నారు సినిమా థియేటర్ లో సామాన్య ప్రజలు సినిమా చూడకుండా ఇష్టం వచ్చినట్టు టికెట్ల రేట్లు పెంచారు అని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా ఇండస్ట్రీ వాళ్లు అధికార ప్రభుత్వం కలిసి సామాన్య. ప్రజలు సినిమా చూసేలాగా టికెట్ల ధర నీ తగ్గించాలని సూర స్రవంతి.డిమాండ్ చేశారు. సినిమా టికెట్స్ మీద ఉన్న ఇంట్రెస్ట్ రైతుల మీద ఉంటే మన రాష్ట్రంలో ఎలాంటి పేదరికం ఉండదని అన్నారు సినిమా చూసిన వాడి జేబు కాలి అవుతుంది సినిమా తీసిన వాడి ఆదాయం కోట్ల లో ఉంటుందని సూర స్రవంతి వాపోయారు ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి నీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చి వదిలేసి కొన్ని రోజులు పోలీస్ నిఘా లో పెట్టీ ఇమ్మడి రవి తెలివి తేటలు నీ. సైబర్ క్రైమ్.పోలీసు వాళ్ళు మంచి కి వాడుకోవాలని సూర స్రవంతి మాట్లాడారు..

# ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా అరటి పండ్లు పంపిణీ

**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక నవంబర్ 19**
కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో తేది:19-11-2025 రోజున ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో టిపిసిసి కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్నముదిరాజ్ వీణవంక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాలలోని సుమారు 250 మంది విద్యార్థిని విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేసి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా సమ్మన్న మాట్లాడుతు భారత మాజీ ప్రధాని దేశం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి దేశ సేవ చేసి,ప్రాణాలు త్యాగం చేసినారాని ఆమె సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి అధ్యక్షులు మరియు టిపిసిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా సాంస్కృతి సేన అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ ,ప్రచార కార్యదర్శి ధరిపెల్లి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ పొట్లాల శివ,అధ్యక్షులు మారముల్ల కిరణ్, జమ్మికుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసు సునీల్, వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గంగాడి రాజిరెడ్డి ,గోనెల అఖిల్, జెడ్ పి హెచ్ ఎస్ ఇంచార్జ్ హెచ్ ఎం చంద్రమౌళి,వెంకటరాజం, లింగయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.






# పొల్యూషన్ పై అవగాహన ర్యాలీ నిర్వహించిన విద్యోదయ విద్యాసంస్థలు

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 19**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల , 5 పొల్యూషన్, బిప్లాస్టిక్ తగ్గింపు, స్వచ్ భారత్, హెల్మెట్ వినియోగం , డ్రంక్ అండ్ డ్రైవ్ ర్యాలీ నిర్వహించడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విద్యార్థిని, విద్యార్థులు ఫ్లెక్సీలను ప్లకార్డ్స్ లను ప్రదర్శిస్తూ విద్యోదయ పాఠశాల నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీలో పాల్గొనడం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, “పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ఎన్నో ప్రమాదాలు నివారించవచ్చు. హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం మన జీవన రక్షణకే” అని ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ, “విద్యార్థులు చిన్న వయస్సులోనే సమాజానికి ఉపయోగపడే విలువలను నేర్చుకుంటూ ఇలాంటి ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయం.పర్యావరణ పరిరక్షణ, బాధ్యతాయుత పౌరసత్వం గురించి ప్రతి ఇంటికి ఈ సందేశం వెళ్లేలా చూడాలి” అనిఅన్నారు.పాఠశాల కరస్పాండెంట్ ఆర్యన్ కౌశిక్ విద్యోదయ మాట్లాడుతూ, “సమాజాభివృద్ధికి తోడ్పడే విలువలను విద్యార్థుల్లో పెంపొందించడం మా పాఠశాల ప్రధాన లక్ష్యం. ఈ అవగాహన ర్యాలీ ద్వారా పిల్లలు నేర్చుకునే సందేశాలు భవిష్యత్తులో భారత పౌరులుగా వారిని మరింత బాధ్యతాయుతంగా తీర్చిదిద్దుతాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం మాకు సంతోషాన్ని మరియు పాఠశాల గౌరవాన్ని పెంచాయని తెలిపారు.












# ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**– పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని మహంకాళి గుడి వద్ద బుధవారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత ప్రధానిగా అనేక సంక్షోభాలను సవాళ్లగా స్వీకరించి గెలిచిన గొప్ప నారీమణి ఇందిరాగాంధీ అని, బ్యాంకులను జాతీయకరణ చేసి ధనికులే బ్యాంకులో దాచుకోవడం కాకుండా ప్రతి ఒక్కరూ బ్యాంకులో దాచుకునే విధంగా చేసినటువంటి గొప్ప వ్యక్తురాలు ఇందిరాగాంధీ అని వారన్నారు. కాబట్టి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు బింగి మహేష్, కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, పులి రాంబాబు, ఇప్పపుల అజయ్, తోట రాజు, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, వస్తాద్ కృష్ణ, సాబీర్, కోయల్ కార్ మస్తాన్, కోలకాని రాజు, నాగుల రాము, నాగుల విష్ణు, అబ్దుల్ రజాక్, సాయిని అంజయ్య, కట్కూరి శ్రీనివాస్, అంబాటి చందు, న్యాత నవీన్, బోందిల మహేష్, ఇర్ఫాన్, షహీద్, మర్రిపెల్లి రాజు, వలీ ముహమ్మద్, మైలారం రాము, రమేష్, పోకల అశోక్, తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు

**– మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు.**

**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం మాజి కౌన్సిలర్ చిట్టిబాబు మాట్లాడుతూ దేశంలో గరీబ్ హటావో అనే నిదానంతో బడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన ఘనత ఇందిరమ్మకే దక్కుతుందని మెదక్ పార్లమెంట్ సభ్యురాలుగా గెలిచి ప్రధాని అయిందని మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది ఇందిరాగాంధీ అని అన్నారు
ఓడిఎఫ్, బీడీఎల్ వంటి కర్మ గారాలు ఏర్పాటు చేసి ఇక్కడ యువతకు వేళా ఉద్యోగాలు కల్పించారు అని ఆయన చెప్పుకొచ్చారు పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి సిలింగ్ ద్వారా భడా భూస్వాముల నుండి తీసుకొని భూమిలేని నిరుపేద రైతులకు భూములు ఇచ్చి రైతుల గరీబోళ్ల పక్షాపాతిగా ఇందిరా గాంధీ నిల్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ జి మల్లయ్య, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, లక్ష్మణ్, శరత్ బాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్ యాదయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్, కాంగ్రెస్ నాయకులు డాకూరి శ్రీనివాస్, కోషికే రాజశేఖర్, బేగరి అనిల్, ఆకుల నందు, పోచయ్య, జిశాన్, చోటు ఖాన్, అడ్డు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.







# రాజన్న 27 రోజుల హుండీ ఆదాయం 2.3కోట్లు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి హుండీల లెక్కింపు బుధవారం ఆలయ ఓపెన్ స్లాబ్ లో జరిగింది. 27 రోజులకు గాను రెండు కోట్ల మూడు లక్షల 25వేల 676రూపాయల నగదు, బంగారం 228 గ్రాములు,వెండి:14 కిలోల 300 గ్రాములు వచ్చినట్లు ఆలయ ఈవో ఎల్ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

# భారతదేశ ఉక్కు మహిళ ఇందిరాగాంధీ..

**-సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిర పాలన**
**-ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన**
**-నీలం మధు ముదిరాజ్..**

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
తన పరిపాలన దక్షతతో భారత దేశ ఉక్కుమహిళగా పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.
బుధవారం ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా చిట్కూల్ లోని ఆయన నివాసం వద్ద, పేదలకు ఆమె అందించిన సంక్షేమాన్ని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి భారతీయుల గుండెల్లో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. నాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని పేర్కొన్నారు.



## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ అర్బన్, రూరల్,పట్టణ పరిధిలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి, కల్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన వేములవాడ అర్బన్ మండలానికి చెందిన 19 రూరల్ మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,అర్బన్ మండల పరిధిలో 23 మంది లబ్ధిదారులకు 9 లక్షల 10 వేల, పట్టణ పరిధిలో 27 మంది లబ్ధిదారులకు 12 లక్షల 87 వేలు,రూరల్ పరిధిలో 27 మంది లబ్ధిదారులకు 09 లక్షల 97 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సెల్ పాయింట్ అసోసియేషన్ అధ్యక్షునిగా కోనమ్మగారి రాము





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ సెల్ పాయింట్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం పట్టణంలో జరిగాయి. ఈ సందర్భంగా సెల్ పాయింట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కోనమ్మగారి రామును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా పబ్బా ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా అంబటి మహేష్,నేరెళ్ళ సాయి కోశాధికారిగా నాగుల వెంకటేశం, సంయుక్త కార్యదర్శులుగా తాటికొండ శ్రీనివాస్ ,చేపూరి ప్రణవ్, సాదిక్, బత్తిని సంతోష్, కార్యవర్గసభ్యులుగా ఏదిగ తిరుపతి, దెబ్బేటి సంతోష్, ఎం.సాయి, బి సురేందర్, షఫీ, పెంట రాజు సలహా దారులుగా మంచాల శ్రీనివాస్, సిరిపురం శ్రీనివాస్, ఎల్ల మల్లేశం లను ఎన్నుకున్నారు.

## అధికారం ఉన్నా...లేకున్నా...

**- మృతుని కుటుంబానికి ఓదార్పు**
**- సరిహద్దు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పర్యటన**

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 19**





అధికారం ఉన్నప్పుడు ఒకలా...అధికారం కోల్పోయాక మరోలా ఉండే నైజం కాదు ఆయనది...అధికారంలో ఉన్నా లేకున్నా పేదవాడికి సాయం చేయాలన్న మంచి మనస్సున్న నాయకుడే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్...సాధారణంగా ఓ రాజకీయ నాయకుడు తమ కార్యకర్త, నాయకుడి ఇంట్లో జరిగే శుభ కార్యమో లేక అశుభ కార్యం ఉంటే వెళ్లడం సహజం...కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా ఓ సాధారణ వ్యక్తి చనిపోతే ఆ వ్యక్తి దశదిన కర్మకు వందల కిలోమీటర్లు వెళ్లి ఆ కుటుంబాన్నిపరామర్శించారు.
చత్తీస్ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లోని పలిమెల మండలం బూర్గుగూడెంకు చెందిన మట్టి శ్రావణ్ అనే వ్యక్తి ఇటీవల మృతి చెందాడు. ఆయన దశదిన కర్మ బుధవారం నిర్వహించగా విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మట్టి శ్రావణ్ ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ముందుగా మృతుడు శ్రావణ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు.ఇలా రాష్ట్ర సరిహద్దులో పర్యటించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.


## మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 19**



జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న అప్పుడు ఈ దేశంలో అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు పెట్టి నిరుపేద కుటుంబాలకు ఎంతగానో సాయం చేశారు ప్రపంచ దేశాలు సైతం ఇందిరా గాంధీ కి ఉక్కు మహిళ అనే బిరుదు కూడా ఇవ్వడం జరిగింది ఇవాళ తాను లేకున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన పేరుతో ఇందిరమ్మ ఇల్లు ప్రవేశపెట్టి ప్రతి గ్రామంలో ప్రతి వార్డులలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది ఆమె ఆశ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలనిప పిలుపునిచ్చారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వీణవంక మండల కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు





**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక నవంబర్ 19**
కరీంనగర్ జిల్లా వీణవంక మండల మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ ఫొటోకీ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినారు
ఎక్కటి రఘపాల్ రెడ్డి,ఎండీ సాహెబ్ హుస్సేన్ కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు అమ్మగా ఇందిరా గాంధీ చిరస్మరణీయం .
ఈ రోజుకు కూడా అన్ని ప్రభుత్వాలు ఇందిరమ్మ పాలన తేవాలని ఆదర్శంగా తీసుకుని చిరస్థాయిగా నిలుస్తున్న ఇందిరమ్మకు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులు అర్పిస్తూన్నాం..
అందుకే మరోసారి ఇందిరమ్మ లాంటి నాయకురాలు ఆమె ఇచ్చిన స్పూర్తి ఈదేశ యువత ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత కోసం జాతీయ భావం ,అభివృద్ధి పెదల పట్ల పూర్తి శ్రద్ధ అన్ని రకాల అంశాలను ప్రాధాన్యత ఇచ్చిన ఇందిరా గాంధీ స్పూర్తి ప్రపంచ స్థాయిలో నిలిచిన నాయకురాలు గరీబీ హటావో అనే నినాదంతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆమెది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, కర్ర భగవాన్ రెడ్డి,గంగాడి రాజి రెడ్డి,గంగాడి తిరుపతి రెడ్డి, ఒడ్డపల్లి కొమురయ్య, ఈదునూరి పైడి కుమార్, మసాడి చొక్కా రావు,అడిగొప్పుల సంపత్,మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య,కర్ర తిరుపతిరెడ్డి, పర్లపల్లి రమేష్, మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్, కామిడి శ్రీపతి రెడ్డి, ఎండీ రషీద్ ధర్మ కర్త జున్నుతుల మధుకర్ రెడ్డి నాయకులు కట్కూరి ఉపేందర్ రెడ్డి, గాజుల శ్రీనివాస్,బొంగోని ప్రశాంత్, పర్లపల్లి ప్రసాద్, పత్తి సమ్మిరెడ్డి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, అందె కుమార్, గట్టయ్య, సురేష్, ఎండీ రజాక్ గ్రామ అధ్యక్షులు అలేటి శ్రీపాల్ రెడ్డి,మ్యాడగొని కుమారస్వామి యూత్ కాంగ్రెస్ నాయకులు పోతారవేన సతీష్,ఒరేం అఖిల్ సేవ దళ్ అవాల రామకృష్ణ, మోటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వాస్తవాలు ఏమిటో న్యాయస్థానం నిర్ణయిస్తుంది

**- గట్టు కిషన్ రావు వాక్యాలు ఖండించిన బీఆర్ఎస్ నాయకులు**




**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 19**
మంథని: వాస్తవాలను నిర్ణయించే అధికారం న్యాయ వ్యవస్థలకు ఉందని, న్యాయవ్యవస్థ వాస్తవాలను నిర్ణయించి దోషులను శిక్షిస్తుందని మంథని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో బీఆర్ఎస్ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. పాత్రికేయుల సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, మంథని మండలం మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ....మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పై గట్టు వామన్ రావు తండ్రి కిషన్ రావు చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగం పైన పూర్తి విశ్వాసం బీఆర్ఎస్ పార్టీకి ఉందని వారు తెలిపారు. న్యాయవాద దంపతుల హత్య కేసు విషయంలో సిబిఐ ని ఆహ్వానించింది తమ నాయకుడు పుట్ట మధుకర్ అని వారు గుర్తు చేశారు. పుట్ట మధుకర్ ఎదుగుదల చూసి ఓర్వలేకనే అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయవాద దంపతుల హత్య కేసు విషయంలో గట్టు వామన్ రావు తండ్రి చేసినటువంటి వాక్యాలను వారు గుర్తు చేశారు. న్యాయవాద దంపతుల హత్య కేసులో సిబిఐ క్షుణ్ణంగా విచారణ జరుగుతుందని వారు పేర్కొన్నారు. భారత న్యాయ స్మృతి ప్రకారం వందమంది దోషులు తప్పించుకున్న పర్లేదు కానీ ఒక్క నిర్దోషికి శిక్ష పడవద్దు అనే సిద్ధాంతాన్ని మేము బలంగా నమ్ముతామని వారు తెలిపారు. న్యాయస్థానాలు నిజ నిజాలు ఏంటో తెలుసుకొని దోషులను శిక్షిస్తుందని వారు గుర్తు చేశారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కు జనాలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక న్యాయవాద దంపతుల హత్య కేసులో ఇరికించేందుకే వామన్ రావు తండ్రి కిషన్ రావు వ్యాఖ్యలు చేస్తున్నారని తీవ్రంగా వ్యతిరేకించారు. న్యాయవాదుల హత్య కేసులో తనకు రూ. 100 కోట్లు ఇస్తానని ఏ న్యాయవాది అన్నారో, ఆ న్యాయవాది పేరు బహిరంగంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అట్టి విషయంలో కూడా సిబిఐ విచారణ జరిపించాలని వారు కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మంథని మండల యువజన విభాగం అధ్యక్షుడు కొండ రవీందర్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, నాయకులు జంజర్ల శేఖర్, పుప్పాల తిరుపతి, పిల్లి సత్తయ్య, పుట్టపాక మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు యాకూబ్, ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత నాది..

**- హిందూ ధర్మాన్ని, హిందువుల మనోభావాలను గౌరవిస్తా**
**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**







**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 19:**
సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత నాదని.. హిందూ ధర్మాన్ని, హిందువుల మనోభావాలను గౌరవిస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వెల్లడించారు. రామగుండం బి పవర్ హౌజ్ జంక్షన్ వద్ద రామగుండం గుట్టపై రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ సంకల్ప దీక్షతో ధనుర్భాన రామాంజనేయ స్వామి 108 అడుగుల విగ్రహ ప్రతిష్టాపన కోసం నిర్మాణం అవుతున్న స్థలంలో బుదవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ధనుర్భాన రామాంజనేయ స్వామి ట్రస్ట్ సభ్యులు ఏబీసీ రెడ్డి, కందూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గుట్టపై అన్ని ఏర్పాట్లు చేయగా, దాదాపు 108 జంటలతో రామగుండంలోని వేదపండితులు అందరూ తరలివచ్చి అత్యంత వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. దాదాపు రెండు గంటలపాటు అశేష భక్తవాహిని నడుమ స్వామి ఆలయం ఆవరణంలో వ్రతాన్ని నిర్వహించారు. వ్రతం అనంతరం వ్రతం ఆచరించిన వారితో పాటు అక్కడకు వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు. అలాగే కొండపై అందరికీ కార్తీక మాస భోజనాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం ప్రాంతాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తున్నానని తెలిపారు. ఆ దేవుని ఆశీస్సులతో ఈ కొండపై 108 అడుగుల ధనుర్భాన రామాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించబోతున్నామని తెలిపారు. అలాగే ఇక్కడే శివుని ఆలయం, అమ్మవారి ఆలయం, మానస దేవి ఆలయం నిర్మాణం చేస్తామని వెల్లడించారు. రాముని గుండాలపై ఆగిపోయిన వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరిని నడి ఒడ్డున ఉన్న పోచమ్మ మైదానంలోనీ పోచమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని, శ్రీ కోదండ రామాలయంలో గోపురాలను నిర్మాణం చేయబోతున్నామని త్వరలోనే పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఇవే కాకుండా ఇప్పటికే అనేక గ్రామాల్లో వివిధ ఆలయాలను నిర్మాణం చేపట్టామని, సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత తనదనీ, హిందూ ధర్మాన్ని, మనోభావాలను కూడా కాపాడుతామని, అలాగే ముస్లింల, క్రిస్టియన్ల మనోభావాలను కూడా కాపాడుతామని తెలిపారు. ఇక్కడ గోదావరి ఒడ్డున వేద పాటశాల కావాలని కోరారనీ, తన సొంత ఖర్చులతో వేద పాటశాలను కూడా నిర్మిస్తాననీ వెల్లడించారు. స్వామి వారి వ్రతంలో పాల్గొన్నవారికి, వ్రతాన్ని తిలకించిన వారికి ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని, అందరూ బాగుండాలనీ, తనపై తప్పుడు ప్రచారం చేసే వారు కూడా బాగుండాలనీ ఎమ్మెల్యే కోరుకున్నారు.

## ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మొండెద్దుల మల్లేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 19:**
గోదావరిఖని చౌరస్తా టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం ఇద్దరు పోటీ చేయడం జరిగింది. అసోసియేషన్ సభ్యులు 128 ఉండగా, 120 మంది సభ్యులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జరిగిన ఎన్నికల్లో 72 ఓట్లు మొండెద్దుల మల్లేశ్ కు రాగా, అసాల స్వామికి 48 ఓట్లు వచ్చాయి. అధ్యక్షుడుగా మొండేద్దుల మల్లేష్ గెలుపొందారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ నా గెలుపు అసోసియేషన్ సభ్యులందరి గెలుపు అన్నారు. 2013లో, 2021లో, ప్రస్తుతం 2025తో మూడవ సారి ఘన విజయం సాధించామన్నారు. త్వరలోనే నూతన కమిటీని నియామకం చేయడం జరుగుతుందన్నారు. ట్యాక్సీ అసోసియేషన్ సభ్యుల సమస్యల సాధన కోసం కృషిచేస్తామన్నారు. ఓటు వేసి గెలిపించిన సభ్యులందరికీ మొండెద్దుల మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గెలుపొందిన సందర్భంగా అసోసియేషన్ సభ్యులతో కలిసి స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ క్యాంపు ఆఫీస్ లో కలిసి ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించగా, విజయం సాధించిన మల్లేష్ కు అభినందనలు తెలియజేశారు. అసోసియేషన్ సభ్యుల సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ముస్క లక్ష్మణ్, బోగోజుల బాపన్న, శ్రీనివాస్, పంజాల తిరుపతి, బేతి రవి, ఇరుగుల వినోద్, మామిడి రాజయ్య, దుర్గం మొగిలి, ఈద రాజమౌళి, బండ రాజయ్య, వేముల సాయి, బొంగోని తిరుపతి, జనగామ సాయి, అక్కెపల్లి శ్రీనివాస్, రామగిరి క్రాంతి, మధు, నంది రాకేష్, రావుల సతీష్, రౌతు చంద్రమౌళి, మాతంగి మల్లేశ్, బసాని సంతోష్, పొనగంటి శ్రీనివాస్, తోట మహేందర్, బొడ్డు సుమన్, రామగిరి శ్రీనివాస్, రాసపల్లి శంకర్, గౌరీ మహేందర్, కర్రావుల రామరాజు, తోటపల్లి సతీష్, మామిడి సాయి, గాడవెన కుమార్, పులి నేతాజీ, పట్టా అనిల్ కుమార్, బండ సతీశ్, ఇంతియాజ్, మతీన్, యాసిర్, జహంగీర్, యూసఫ్, తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# పునరుద్పాదక ఇంధన రంగంలో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ తో సింగరేణి ఒప్పందం

### సింగరేణి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్ అమ్మకంలో సహకారానికి అంగీకారం సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ సమక్షంలో ఒప్పందం

**హైదరాబాద్ నవంబర్ 19,తెలుగు వెలుగు**

సింగరేణి సంస్థ పునరుద్పాదక ఇంధన రంగంలో విద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున చేపట్టబోతున్న నేపథ్యంలో ప్రముఖ జాతీయ స్థాయి విద్యుత్ ఉత్పాదక సంస్థ ఎన్టీపీసీ వారి అనుబంధ కంపెనీ ఎన్ జీ ఈ ఎల్ (ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్) తో ఒక కీలక ఒప్పందం కుదుర్చుకుంది. బుధవారం హైదరాబాద్ లో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ తో పాటు సంస్థ డైరెక్టర్లు, ఎన్ జీ ఈ ఎల్ తరఫున ఉన్నతాధికారులు ఆర్. మౌర్య, బిమల్ గోపాల చారి పాల్గొన్నారు.
ఒప్పంద వివరాలను సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ వివరిస్తూ సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా పలు పునరుద్పాదక ఇంధన రంగంలో ప్లాంట్లను నెలకొల్పాలని నిర్ణయించిందని, జాతీయ స్థాయిలో విద్యుత్పాదనలో దశాబ్దాల అనుభవం ఉన్న



ఎన్టీపీసీ సహకారాన్ని తీసుకోదలచామని, ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ ఎనర్జీ ఉత్పాదన కోసం ఏర్పాటు చేసిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. సింగరేణి సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వద్ద 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, అలాగే సోలార్ విద్యుత్తును 5 వేల మెగావాట్లకు పెంచాలని నిర్ణయించిందని, మణుగూరు వద్ద జియో థర్మల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని యోచిస్తోందని, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ కూడా నిర్మించాలన్న లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి రంగంలో అపార అనుభవం గల ఎన్టీపీసీ తోనూ అనుబంధ సంస్థ అయిన ఎన్ జి ఈ ఎల్ కంపెనీ తోనూ ఒప్పందం కుదుర్చుకోవడం ఒక శుభ పరిణామం అన్నారు.

గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ఏర్పాటులో సాంకేతిక సహాయం లేదా ఉమ్మడి భాగస్వామ్యం అంశం కూడా పరిశీలిస్తున్నామన్నారు. భవిష్యత్ లో సింగరేణి గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును విక్రయంలోనూ ఎన్టీపీసీ సహకారం తీసుకోనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ అనుబంధ సంస్థ ఎన్ జీ ఈ ఎల్ ఉన్నతాధికారి బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ బిమల్ గోపాలాచారి, హెడ్ (సివిల్ ఇంజినీరింగ్) ఆర్.ఆర్.మౌర్యలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలోకి కూడా ప్రవేశించడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. తాము కూడా గ్రీన్ ఎనర్జీ వైపు వేగంగా అడుగులు వేస్తున్నామని ఇరువురి పరస్పర సహకారం మరియు భాగస్వామ్యంతో దేశ విదేశాల్లో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒప్పందం అనంతరం ప్రాజెక్టుల వారీగా సమీక్ష నిర్వహిస్తామని ఇరు పక్షాలకు లాభదాయకమైన ప్రాజెక్టులను ఎంపిక చేసి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. 13 దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణితో కలిసి నడవడం ఆనందంగా ఉందని అన్నారు.
సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎం. తిరుమలరావు, ఈడీ (ఎన్టీపీపీ) చిరంజీవులు, జీఎం (కోఆర్డినేషన్, మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్, జీఎం విశ్వనాథ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్‌కు అమెజాన్‌తో ఒప్పందానికి సంప్రదింపులు

### మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్‌లు, సోలార్ ప్లాంట్లు, బస్సులు తెలంగాణ సంప్రదాయానికి అనుగుణంగా చీరెల పంపిణీ మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ మహిళా సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్: నవంబర్ 19 తెలుగు వెలుగు**

తెలంగాణవ్యాప్తంగా మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వివిధ వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌సీ) సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు. తెలంగాణలోని ఆడ బిడ్డలకు పుట్టింటి వాళ్లు.. అన్నదమ్ములు సారె చీరె పెట్టడం సాంప్రదాయమని... అలాగే రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డను తోబుట్టువుగా భావించి తమ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి మహిళకు చీర అందిస్తుందని సీఎం అన్నారు. తెలంగాణలోని అర్హులైన కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు సీఎం తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి పేరిట చీరల పంపిణీ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని... ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సీఎం సూచించారు. నవంబరు 19 నుంచి డిసెంబరు 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లోని 18 ఏళ్లు నిండిన మహిళలకు చీరల పంపిణీ పూర్తి చేయాలని.. ఇందుకు 65 లక్షలు అందుబాటులో ఉంచామని సీఎం తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు 35 లక్షలు చీరలు పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారు. అర్హులైన ప్రతి మహిళకు చీర అందుతుందని... ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన సామాజక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సీపెక్) డాటాను దగ్గర పెట్టుకొని ప్రతి మహిళకు చీర అందెలా చూడాలని.. చీర అందించే సమయంలో ఆధార్‌ను తీసుకోవాలని.. ముఖ గుర్తింపు చేపట్టాలని సీఎం కలెక్టర్లకు సూచించారు.

## అవకాశం ఉన్నచోటల్లా మహిళలకు ప్రోత్సాహం..

మహిళల ఉన్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం వడ్డీలేని రుణాల విషయంలో నిర్లక్ష్యం వహించిందని... తాము వడ్డీలేని రుణాలు ఇవ్వడంతో పాటు అందుకు సంబంధించిన నిధులు విడుదల చేసిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.
మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానులను చేశామని సీఎం తెలిపారు. యూనిఫాంలు కుట్టే బాధ్యతను అప్పజెప్పడంతో మహిళా సంఘాలకు రూ.30 కోట్ల ఆదాయం సమకూరిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో రూ.534 కోట్ల పనులు చేపట్టామని, ధాన్యం కొనుగోళ్లు మహిళా సంఘాలకే అప్పజెప్పామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శిల్పారామం పక్కన రూ.వందల కోట్ల విలువైన 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని సీఎం అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలనే లక్ష్యంతో అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళల గౌరవం పెంచాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతోందన్నారు. రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ చీరలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక క్రమశిక్షణతో బ్యాంక్‌లు రుణాలు ఇచ్చేందుకు సంఘాల దగ్గరకు వస్తున్నాయని తెలిపారు. 98 శాతం రుణ చెల్లింపుతో సంఘాలు తమ క్రమశిక్షణను చాటుతున్నాయని కొనియాడారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపైనా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని.. వాటిని తిప్పికొట్టాలని సూచించారు. ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలనే ఉద్దేశంతో ఆకాశం రంగును చీరలకు ఎంచుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

## మీ పెట్రోల్ బంక్ ఎలా నడుస్తోంది..:

మీ సంఘం ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్ ఎలా నడుస్తోందని నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అధ్యక్షురాలు అరుంధతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగారు. బాగా నడుస్తోందని.. నెలకు రూ.4 లక్షల రాబడి వస్తోందని ఆమె సీఎంకు తెలియజేశారు. ఇతర జిల్లాల నుంచి సంఘాలను అక్కడకు తీసుకెళ్లి వారి పని తీరు.. రాబడిని ప్రత్యక్షంగా చూపాలని కలెక్టర్లకు సీఎం సూచించారు..

## డిజైన్లు ఎంతో బాగున్నాయి...

తమకు ఇస్తున్న చీరల డిజైన్లు ఎంతో బాగున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 9 మీటర్లు, 6 మీటర్ల చీరలు తమకు నచ్చినట్లు ఉన్నాయని.... తమకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె సీఎంకు తెలియజేశారు.

## మాకు యూనిఫాం ఇచ్చినట్లు ఉంది....

ఇందిరామహిళా శక్తి చీరలు ఇవ్వడం ద్వారా తమకు యూనిఫాం వచ్చిందనే సంతోషం ఉందని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి తెలిపారు. ఈ చీరలు ధరించడం ద్వారా తమ సంఘాల మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఆమె అన్నారు.

# కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ

### వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నవంబర్ 19 తెలుగు వెలుగు**

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని బుధవారం ప్రారంభించుకున్నాం అని ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం అని ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలని అన్నారు ఒక పండగ వాతావరణంలో



ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండ ని మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశాం అన్నారు స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం అన్నారు ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం అని చెప్పారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు గ్రామీణ ప్రాంతాల్లో ఇవాళ్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందివివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు

# రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయి లభ్యం..

### 10 కేజీల గంజాయి స్వాధీనం..

**హైదరాబాద్ నవంబర్ 19 తెలుగు వెలుగు**

వరంగల్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో గంజాయి ఉన్నట్లు అందిన సమాచారం మేరకు ఎస్టీఎఫ్ డీ టీమ్ సీఐ నాగరాజు సిబ్బంది కలిసి హైదరాబాద్ నుంచి వెళ్లి రైల్వే స్టేషన్ సమీపంలో పరిశీలిన జరిపిపారు.అనుమానస్పదంగా ఒక పాస్టిక్ సంచి కనిపించింది. ఆ సంచిని పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. లభించిన గంజాయిని తూకం వేయగా 10 కేజీలు ఉన్నట్లుగా నిర్ధారించారు.సంబంధిత గంజాయికి సంబంధించిన వ్యక్తులు ఎవ్వరు కనిపించక పోవడంతో గంజాయిని కాళీ వరంగల్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.



# మణికొండలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 తెలుగు వెలుగు**

మణికొండ ప్రాంతంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక అతిథులుగా హాజరై పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు.

## ప్రారంభోత్సవాలు

పురపాలక సంఘం కార్యాలయ భవనం ప్రారంభోత్సవం: మణికొండ పురపాలక సంఘ పరిధిలో నిర్మించిన నూతన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.

## అంచనా విలువ:

ఈ భవన నిర్మాణం కోసం అంచనా విలువ లిరూ. 1840.00 లక్షలులిగా నిర్ణయించగా, ఇది మున్సిపల్ సాధారణ నిధుల కింద చేపట్టబడింది. ఈ నూతన భవనం ద్వారా ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.
క్రికెట్ స్టేడియం గ్రౌండ్ ప్రారంభోత్సవం:యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో, రూ. 3.05 కోట్లతో వ్యయంతో నిర్మించిన అత్యాధునిక క్రికెట్ స్టేడియం గ్రౌండ్‌ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు.
శంకుస్థాపన పందెం వాగు పై స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన:లి వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం, పందెం వాగుపై సుమారు రూ. 99.50 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించనున్న స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు గారితో కలిసి
శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు. ఈ డ్రైన్ నిర్మాణం పూర్తయితే మణికొండ పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు వరద ముప్పు నుంచి శాశ్వత విముక్తి లభిస్తుంది.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ, మణికొండ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, మౌలిక వసతుల కల్పనకు నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్/కమిషనర్ ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు...

# ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ 2026 దసరా నాటికి పూర్తి చేసి తీరుతాం

**ఉప్పల్ దారిలో ఇప్పటికే బి.టి రోడ్డు పనులు మొదలు పెట్టాం**
**5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయింది**
**మేడారం జాతర ప్రారంభం వరకు నాణ్యమైన బి.టి రోడ్డు పూర్తి చేస్తాం**
**ఉప్పల్ వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి,మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నాం**
**రోడ్డు పనులు,ఎలివేటెడ్ కారిడార్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి**
**ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని పనిచేస్తున్నాం...ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నిర్మాణం ఆగే ప్రసక్తే లేదు**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2026 దసరా నాటికి ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభిస్తాం**
**- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**హైదరాబాద్:లినవంబర్ 19 తెలుగు వెలుగు**



ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ కు సంబంధించి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు,ప్రయాణికులకు మరో శుభవార్త చెప్పారు.
ఎట్టి పరిస్థితుల్లో ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ 2026 దసరా నాటికి పూర్తి చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా బుధవారం నాడు ఆర్ అండ్ బి, %వీశీ=ు౧%,అధికారులకు,నిర్మాణ సంస్థకు మంత్రి ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న గతుకుల రోడ్డు మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి వెంటనే బిటి రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఉప్పల్ వరంగల్ మార్గంలో అధికారులు ఇప్పటికే బి.టి రోడ్డు పనులు మొదలు పెట్టారు. ఉప్పల్ వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి,మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నామనీ అన్నారు.
మొత్తం 5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయిందనీ,మేడారం జాతర ప్రారంభం వరకు నాణ్యమైన బి.టి రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు. బిటి రోడ్డు పనులు,ఎలివేటెడ్ కారిడార్ పనులు పొద్దున,రాత్రి షిఫ్టుల వారిగా శరవేగంగా కొనసాగుతున్నాయనీ ఇచ్చిన మాట ప్రకారం,రాజకీయాలకు అతీతంగా 2026 దసరా నాటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభిస్తామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం నవంబర్ 20 2025

# కొత్త మద్యం షాపులకు లైసెన్స్‌లు జారీ చేయండి..

### రంగారెడ్డి సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్

**హైదరాబాద్ నవంబర్ 19 తెలుగు వెలుగు**

డిసెంబరు 1 నుంచి ప్రారంభమయ్యే కొత్త మద్యం పాలసీలో భాగంగా మద్యం షాపులను కౌవసం చేసుకున్న వారందరికి లైసెన్స్‌లు జారీ చేయాల్సిందిగా రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి.దశరథ్ ఎక్సైజ్ సూపరింటెండ్‌లను అదేశించారు.

బుధవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో ఈఎస్‌లు, ఏఈఎస్‌లు, సీఐలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్ కింద 514 మద్యం షాపులు ఉన్నాయి. ఈ మద్యం షాపులను దక్కించున్న నిబంధనల మేరకు లైసెన్స్‌లు ఇవ్వడంతోపాటు ప్రభుత్వానికి లైసెన్స్ ఫీజు కిందా చెల్లించాల్సిన డబ్బులను చెల్లించే విధంగా ఈ ఎస్‌లు సీఐలతో పర్యవేక్షించాలని సూచించారు.



ప్రస్తుతం నడుస్తున్న మద్యం షాపులకు సంబంధించిన బకాయిలను వసూలు చేయాలని, టార్గెట్ల మేరకు మద్యాన్ని లిఫ్ట్ చేసే విధంగా చూడాలన్ని డిప్యూటి కమిషనర్ అన్నారు.

ఇదే సమయంలో మద్యం షాపులు రాని వారు లభాగా కోసం ప్యూరియస్ లిక్కర్, నాన్ డ్యూటి పయిడ్ లిక్కర్‌లను అమ్మకాలు జరుపుకుంట చూడాలని అదేశించారు.

ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన 145 జీవో ప్రకారం బార్ షాపులను అవుటర్ రింగ్ లోపల మార్చుకోవడానికి కూడ దరషాస్తులు వస్తే తీసుకోవాలని కోరారు. బార్ షాపులకు సంబంధించిన బకాయిలను కూడ రీవకరీపై దృష్టి పెట్టాలని, రీనివల్ చేయించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డీసీ సిబ్బందికి అదేశించారు. వీటితో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ , డీటీఎఫ్ టీమ్‌లు క్రైమ్ కంట్రోల్‌పై దృష్టి పెట్టాలని అదేశించారు.

ఈ సమావేశంలో శంషాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సరూర్‌నగర్, వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండ్‌లు కృష్ణ ప్రియ, ఫయాజోద్దీన్, కె.నవీన్ , విజయ భాస్కర్ గౌడ్‌లతోపాటు ఏఈఎస్‌లు, సీఐలు పాల్గన్నారు.

## మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి



**హైదరాబాద్ నవంబర్ 19 తెలుగు వెలుగు**

జల సంరక్షణలో జల్ సంచయ్ జన భాగిదారి జాతీయ అవార్డును అందుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జలమండలి దేశంలోని అన్ని మున్సిపాలిటీలతో పోటీపడి అవార్డును సొంతం చేసుకోవడంతో అశోక్ రెడ్డిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ అవార్డును మంగళవారం 18న జలమండలి ఎండీ అశోక్ రెడ్డి న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన 6వ నేషనల్ వాటర్ అవార్డ్స్ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గారి చేతుల మీదుగా అందుకున్నారు.

జలమండలికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జల సంరక్షణలో జలమండలి చేపడుతున్న కృషికి గాను అవార్డుకు అందుకోవడం గర్వంగా ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వం కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన '10 టాప్ మున్సిపల్ కార్పొరేషన్' కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచినందుకు జల్ సంచయ్ జన భాగిదారి 1.0 అవార్డ్ అందించారు. ఈ అవార్డు భాగంగా నీటి సంరక్షణ కార్యక్రమాల కోసం రూ.2 కోట్ల నగదు ప్రోత్సాహక బహుమతిని జలమండలికి అందిస్తారు.

బుధవారం తెలంగాణ సచివాలయం సీఎం ఛాంబర్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హైదరాబాద్ ఇంచార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ మంత్రులు శ్రీమతి సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి పాల్గొన్న ఈ కార్యక్రమంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్, డైరెక్టర్(ఆపరేషన్స్ -1), వినోద్ భార్గవ, కేంద్ర నోడల్ అధికారి జల్ శక్తి అభియాన్ కిరణ్ రెడ్డి, సెంట్రల్ గ్రౌండ్‌వాటర్ బోర్డు సైంటిస్ట్ డా.సుధీర్ కుమార్, జలమండలి ఇంకుడుగుంతల ప్రత్యేక అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల అక్రమాలకు బాధ్యులెవరు?

**హైదరాబాద్ నవంబర్ 19 తెలుగు వెలుగు**

బీహార్‌లో ఈ నెల 9వ తారీఖున జరిగిన ఎన్నికలలో అనేక రకాల అక్రమాలు జరిగినట్టు




మీడియా సంస్థలు, అనేక పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు తమ వాదనలు ప్రజల ముందుకు తెస్తున్నారని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.యస్.బోస్ అన్నారు. బీహార్‌లోని ఏన్డీయే ప్రభుత్వం తర్వాత ఏర్పడే కొత్త ప్రభుత్వం కొలువుతీరటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలకు కావాల్సింది ఎవరు ముఖ్యమంత్రి, మంత్రులెవరు అనేది కాదు. ఎన్నికలు సక్రమంగా జరిగాయా? లేదా, లేక అక్రమాలు జరిగాయా! అనేది ముఖ్యం. ఎన్నికలలో అక్రమాలు జరిగితే కొత్త ప్రభుత్వం కూడా అక్రమ ప్రభుత్వమే అవుతుంది. ఎస్ఐఆర్ పేరుతో అక్రమంగా తొలగించిన ఓట్లు మరియు అసలు ఓట్ల కన్న 2.4 కోట్లు అదనంగా పోల్కైతే సమాధానం చెప్పవల్సిన కమీషన్ అక్రమంగా పడిన ఓట్లతో ఎన్నికల ఫలితాలు ప్రకటించి తన చేతులు దులుపుకోవటం సహించరాని విషయం. ఎన్నికల కమీషన్ రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ. అది ప్రజలకు జవాబుదారిగా ఉండాలనే విషయాన్ని గుర్తించకపోవటం రాజ్యాంగ ద్రోహం మరియు ప్రజా ద్రోహం. రాష్ట్రంలో రాజ్యాంగ పదవిలో ఉన్న గవర్నర్ గానీ, దేశాధ్యక్షురాలు గానీ ఎన్నికల అక్రమాలపై స్పందించకపోవటం వింతగా ఉందని ఆయన అన్నారు. అలాగే రాజ్యాంగ అమలును పరిరక్షించవల్సిన దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా ఏమీ పట్టించుకోకపోవటం ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలు ఎందుకు స్పందించటం లేదో అర్థం చేసుకోలేక దేశ ప్రజలు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. దేశ ప్రజలకు కావాల్సింది లీగల్ లిటిగేషన్ కాదు. సక్రమమైన ఎన్నికలు, న్యాయబద్ధమైన ప్రభుత్వాలు కావాలి. అంతేగానీ "కర్ర ఎవరిద్కైతే బర్రె వాడిదే అన్నట్లు" అధికారం ఎవరిది అయితే న్యాయం వారిదే అనే విధానం ఆటవిక రాజ్యానికి నిదర్శనం. అందుకే రాజ్యాంగ వ్యవస్థలు బీహార్‌లో జరిగిన ఎన్నికల అక్రమాలపై స్పందించాలని ప్రజలకు దేశంలో న్యాయం బ్రతికే ఉన్నదని భరోసా కల్పించాలి. అలాంటి భరోసా ఉండాలంటే బీహార్ ఎన్నికలపై దేశాధ్యక్షురాలు న్యాయ విచారణకు ఆదేశించి విచారణ జరిపి అక్రమార్కులను జైళ్లో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.. ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం కలిగించే బాధ్యత ఈ సమయంలో దేశాధ్యక్షురాలిపైనే ఉన్నదని ఆయన అన్నారు.

## "స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా"గా తెలంగాణ

### "ఏఐ"తో ఉద్యోగాలు పోతాయన్నది కేవలం అపోహే సంక్షోభంతో పాటే కొత్త అవకాశాలు: మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ నవంబర్19 తెలుగు వెలుగు**

"స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా"గా తెలంగాణను మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణ యువతను పరిశ్రమల భాగస్వామ్యంతో అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులుగా తీర్చిదిద్దేలా కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నామన్నారు. బుధవారం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్ఐసీ)లో నిర్వహించిన "స్కిల్ కాన్వకేషన్ ఇన్ ఐటీ/ఐటీఈఎస్ సెక్టార్ %ఽ% ఏఐ, డిజిటల్ టెక్నాలజీస్ హ్యాకాథాన్ 2025"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... టెక్నాలజీ రోజురోజుకీ వేగంగా మారుతుందని, ఆ మార్పులను అందిపుచ్చుకోగలిగితేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. రెండేళ్లలోనే 40 శాతానికి పైగా అంతర్జాతీయ కంపెనీలు "జనరేటివ్ ఏఐ" ను తమ కోర్ వర్క్‌లో భాగం చేసుకున్నాయన్నారు. "ఏఐ" వల్ల ఉద్యోగాలు పోతాయన్నది అపోహే, అది కేవలం ఉద్యోగాల స్వరూపాన్ని మాత్రమే మారుస్తుందన్నారు. ఆటోమేషన్ వల్ల 85 మిలియన్ జాబ్స్ పోతే, కొత్తగా 97 మిలియన్ల స్కిల్ బేస్డ్ ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తేల్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంక్షోభంతో పాటే కొత్త అవకాశాలు కూడా వస్తాయని, అందుకు సంసిద్ధంగా ఉండాలని యువతకు సూచించారు. ఓ వైపు సైబర్ క్రైమ్స్ రోజురోజుకీ పెరుగుతున్నాయని, మరోవైపు ఎథికల్ హ్యాకర్లు, సైబర్ సెక్యూరిటీ నిపుణులకు భారీ డిమాండ్ ఏర్పడుతుందన్నారు. వాతావరణ మార్పుల వల్ల క్లీన్ టెక్, ఈవీలు, గ్రీన్ ఇన్నోవేషన్ రంగాల్లో అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. అలా అని ఈ డిజిటల్ యుగంలో కేవలం అకడమిక్ డిగ్రీలతో మాత్రమే ఉద్యోగాలు రావని, ఇన్నోవేషన్, ప్రాబ్లం సాల్వింగ్, ప్రాక్టికల్ స్కిల్స్ ఉంటేనే సక్సెస్ సాధ్యమన్నారు. తమ ప్రభుత్వం భవిష్యత్తును కేవలం ఊహించడం లేదని, దానికి అవసరమైన "స్కిల్లింగ్ ఎకో సిస్టం"ను నిర్మిస్తోందన్నారు. మార్కెట్, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా "రెడీ టూ వర్క్ ఫోర్స్"ను తయారు చేసే బాధ్యతను భుజానికి ఎత్తుకొనిఎత్తుకుందని వివరించారు. కార్యక్రమంలో ఈఎస్ఐసీ డైరెక్టర్ డా.రామేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం లో మెగా హార్ట్ హెల్త్ క్యాంప్

**హైదరాబాద్ నవంబర్ 19 తెలుగు వెలుగు**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని డా. B R అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లోని మూడో అంతస్థులో సెక్రటేరియట్ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం రేనోవా హాస్పిటల్స్ సౌజన్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన AI Based మెగా కార్డియాక్ హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు.

ఈ హెల్త్ క్యాంపు కు దాదాపు 40 మంది రెనోవ హాస్పిటల్ వైద్య సిబ్బంది హాజరై అత్యాధునిక ఎక్విప్ మెంట్ సాయం తో BP , GRBS , ECG , 2D Echo మొదలగు పరీక్షలను నిర్వహించారు . కార్డియాలజీ , జనరల్ ఫీజిషన్ సేవలను free కన్సల్టేషన్ సేవలను ఉద్యోగులకు అందించారు . సచివాలయ ఉద్యోగులు మరియు అధికారులు కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు పెద్ద ఎత్తున హాజరై తమ గుండె పనితీరును తెలియజేసే పరీక్షలను నిర్వహించుకొని , డాక్టర్ల సలహాలు సూచనలు తీసుకున్నారు..

ఈ సందర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ..మారుతున్న జీవన శైలిలలో భాగంగా ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు . ఉద్యోగుల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానికుందన్నారు.. సచివాలయ ఉద్యోగులకు హెల్త్ క్యాంపు పెట్టి వైద్య సేవలను , పరీక్షలను ఉచితంగా అందించిన రేనోవా ఆసుపత్రి వైద్య సిబ్బంది ని మరియు ఈ మెగా క్యాంప్ ఏర్పాటుకు కృషిచేసిన సచివాలయ సంఘం ప్రతినిధులను మంత్రి దామోదర్ రాజనర్సింహా అభినందించారు. అలాగే ఎంపీ బలరాం నాయక్ పాల్గొని అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకొని క్యాంపు జరుగిన పనితీరును అభినందించారు..

ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీగిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్ మరియు కార్యవర్గ సభ్యులు, రెనోవా హాస్పిటల్స్ డైరెక్టర్ టీవీ నగేష్ గారు, డాక్టర్ సోహెబ్ అహ్మద్, డాక్టర్ జవహర్ కార్డియాలజిస్టులు, మిస్టర్ రవీంద్రనాథ్ సి ఓ ఓ, డాక్టర్ శివకుమార్, కుమారి నితిజ్ఞ హర్కరా, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ స్టేట్ IT హెడ్, రాఘవేందర్ రెడ్డి ఏఐపిసి, తదితరులు హాజరయ్యారు..

## ఫతేనగర్‌లో విస్తృత తనిఖీలు..

### 6.50 కేజీల గంజాయి స్వాధీనం..

### 20 మందిపై కేసులు నమోదు..

**హైదరాబాద్ నవంబర్ 19 తెలుగు వెలుగు**



ధూళిపేట్ నుంచి గంజాయి అమ్మకాలు ఫతేనగర్, పార్థివాడ మారాయనే సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం అదేశాలతో స్పషల్ డ్రైవ్ చేపటారు. బాలనగర్ సీఐ యాదయ్య, ఏఈఎస్‌లు మాదవయ్య, జీవన్ కిరణ్‌లు సిబ్బంది కలిసి వారం రోజుల పాటు ఇంటి సోదాలు, గంజాయి అమ్మకాలుఅనుమానం ఉన్న చోట దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తంగా 6.50 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 20మందిపై కేసులు నమోదు చేశారు.

## మక్కాలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఆసిఫ్ నగర్ లోని నటరాజ్ నగర్ లో గల వారి నివాసంలో పరామర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్ నవంబర్ 19 తెలుగు వెలుగు**

సౌదీలో జరిగిన ప్రమాదంలో 45 మంది హైదరాబాద్ బిడ్డలు చనిపోవటం బాధాకర మనీ కాశీలో చనిపోయిన వారు స్వర్గానికి వెళ్తారని మనం ఎలా భావిస్తామో...మదీనాలో చనిపోతే స్వర్గానికి వెళ్తారని ముస్లింలు భావిస్తారని అయితే ఈ సంఘటన మాత్రం వారి ఫ్యామిలీ, ఫ్రెండ్, రిలేటివ్స్ తో పాటు మన అందరికీ కూడా చాలా బాధ కలిగించే సంఘటన. మరణించిన వారి ఫ్యామిలీ మెంబర్స్ ను వెంటనే మదీనా పంపించాలని డిమాండ్ చేస్తున్నా. అని చెప్పారు త్వరతిగతిన పాస్ పోర్ట్, వీసా ప్రాసెస్ ను పూర్తి చేయాలని 60 రోజుల్లోపు అక్కడ డీఎన్ఏ టెస్ట్ పూర్తి అయితే బాధిత కుటుంబాలకు లక్ష రియాలు వస్తాయి. ప్రభుత్వం దీనిపై ఫాలో అప్ చేసి వారికి అండగా నిలవాలని అన్నారు కుటుంబ సభ్యులను మదీనా పంపించే విషయంలో ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలని వారికి డైరెక్ట్ ఫ్లైట్స్ బుక్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి సంఘటనల సమయంలో పొదుపు చేయటం సరికాదని వీలైనంత తొందరగా డైరెక్ట్ ఫ్లైట్ బుక్ చేసి వారి కుటుంబ సభ్యులను సౌదీ పంపించాలని కోరారు

## నార్త్ ఈస్ట్ కనెక్ట్ ఫెస్టివల్‌కు తెలంగాణ ఆతిథ్యం

### హైటెక్స్ వేదికగా రేపటి నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలు హాజరుకానున్న గవర్నర్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఈశాన్య రాష్ట్రాల గవర్నర్లు, మంత్రులు

**హైదరాబాద్ నవంబర్ 19 తెలుగు వెలుగు**

వేదికగా "తెలంగాణ- నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్: ఏ టెక్నో-కల్చరల్ ఫెస్టివల్" పేరిట సాంకేతిక, సాంస్కృతిక మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అసోం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపురల మధ్య సాంకేతిక, సాంస్కృతిక పరిజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకోవడం, తద్వారా ఇరు ప్రాంతాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. హైటెక్స్ లో నవంబర్ 20 నుండి 22 వరకు, రాజ్ భవన్ లో నవంబర్ 25 నుండి 27 వరకు రెండు విడతలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ కార్యాలయం, ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు హైటెక్స్ లో 'సంస్కృతుల సంగమం - సమృద్ధికి సోపానం' అనే అంశంతో ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇతర మంత్రులు, ఈశాన్య రాష్ట్రాల గవర్నర్లు, మంత్రులు హాజరుకానున్నారు.

మొదటి దశ %- సాంస్కృతిక విభాగాలు (నవంబర్ 20-22, హైటెక్స్)

కళా ప్రదర్శనలు: లలిత కళలు , ప్రదర్శన కళలు ప్రదర్శన.

విజ్ఞాన మార్పిడి: సాహిత్యంపై చర్చలు, ఫిల్మ్ ఫెస్టివల్.

సామాజిక అంశాలు: మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి, స్వయం సహాయక బృందాల ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు.

యువతకు ప్రాధాన్యత: క్రీడా సంబంధిత కార్యక్రమాలు.

రెండవ దశ - నైపుణ్యం & అభివృద్ధి (నవంబర్ 25-27, రాజ్ భవన్ & ఫీల్డ్ విజిట్స్)ప్రధాన రంగాలు: వైద్యం & ఆరోగ్య శాస్త్రాలు, ఫార్మా & లైఫ్ సైన్సెస్, ఐటీ & ఐటీఈఎస్ పై ప్యానెల్ చర్చలు జరుగుతాయి.

క్షేత్ర సందర్శనలు: హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రులు, జీనోమ్ వ్యాలీ, టి-హబ్ ను సందర్శిస్తారు.ముగింపు వేడుక: నవంబర్ 27న రాజ్ భవన్‌లో ముగింపు వేడుకతో ఉత్సవం ముగుస్తుంది.ఈ ఉత్సవం తెలంగాణ - ఈశాన్య రాష్ట్రాల మధ్య అభివృద్ధి భాగస్వామ్యానికి కొత్త ఒరవడిని సృష్టిస్తుందని ఆశిస్తున్నారు.

## షఫీ గారిని పరామర్శించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్ నవంబర్ 19 తెలుగు వెలుగు**



జగిత్యాల పట్టణానికి చెందిన షఫీ అనారోగ్యంతో హైదరాబాద్ బంజారాహిల్స్ లోని రెనోవ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా విషయం తీసుకున్న లిరాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ షఫీ గారిని బుధవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తీసుకున్నారు.

అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

తెలుగు-వెలుగు

గురువారం నవంబర్ 20 2025

# భారత్, రష్యాలది దశాబ్దాల స్నేహం

### వ్యవసాయం, విద్యుత్తు, డిఫెన్స్, సహకార బ్యాంకు రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం
### రష్యా బృందంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ నవంబర్ 19 తెలుగు వెలుగు**

భారత్, రష్యా దేశాల మధ్య దశాబ్దాలుగా స్నేహబంధం కొనసాగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు రష్యా బృందం ఆసక్తి చూపడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తుందని, ఆసక్తిని కనబరుస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం సాయంత్రం ప్రజాభవన్లో ఆయన గ్లోబల్ ట్రేడ్ మరియు టెక్నాలజీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (GTTCI ), VTB రష్యన్ బ్యాంక్ ప్రతినీలతో చర్చించారు. వ్యవసాయం, విద్యుత్తు, టెక్నాలజీ రంగాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని డిప్యూటీ సీఎం రష్యా ప్రతినిధి బృందానికి సూచించారు. ఒక సీజన్ లో 1.40 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని వివరించారు. ఫార్మా, ఐటీ రంగాలకు హబ్ గా తెలంగాణ రాష్ట్రం నిలిచిన విషయాన్ని లెక్కలతో డిప్యూటీ సీఎం వివరించారు. మైనింగ్ రంగంలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని 100 సంవత్సరాల పైబడిన చరిత్ర కలిగిన ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి, 45 వేల మంది ఉద్యోగులతో కొనసాగుతున్న విషయాన్ని వివరించారు. సింగరేణి సంస్థ విస్తరణ లో భాగంగా క్రిటికల్ మినరల్ మైనింగ్ దిశగా ముందుకు పోతున్న విషయాన్ని వివరించారు. డిఫెన్స్ రంగంలోనూ హైదరాబాద్ దేశంలోనే ముందంజలో ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామం లాంటిది ఇక్కడ మంచి వాతావరణం, పరిశ్రమలు నెలకొల్పడానికి అవసరమైన భూమి, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, పెద్ద సంఖ్యలో ఇంజనీరింగ్ కళాశాలలు, మంచి నైపుణ్యం ఉన్న తక్కువ ధరకు లభించే మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని డిప్యూటీ సీఎం రష్యా బృందానికి తెలిపారు. 1940 నుంచి ప్రభుత్వ రంగ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా కొనసాగుతుందని, వ్యూహాత్మకంగా హైదరాబాద్ సురక్షిత ప్రాంతమని తెలిపారు. దృఢమైన సహకార బ్యాంకు వ్యవస్థలో టెక్నాలజీ, పెట్టుబడులకు సాదరంగా ఆహ్వానిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. మా శాఖల అధికారులతో కూర్చుని చర్చించి మెరుగైన ఒప్పందాలు జరిగేలా ముందుకు వెళ్లాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని వివరించారు. 2047 విజన్ డాక్యుమెంట్, మూడు ట్రిలియం డాలర్ల ఎకానమీ లక్ష్యసాధన, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మూసి పునర్జీవనం వంటి ప్రణాళికలను రష్యా బృందానికి డిప్యూటీ సీఎం వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రష్యా బృందానికి శుభాకాంక్షలు తెలియజేయాలని వివరించినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, ప్రతినిధి బృందంలో వోల్గా భాష, రష్మీ సలూజ, సంజయ్ కౌశిక్, మోనికా bhanot తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన బొగ్గు సరఫరాకు పటిష్ట చర్యలు

### వినియోగదారుల విజయమే సింగరేణి విజయం
### బొగ్గు నాణ్యత వారోత్సవాల ముగింపు సభలో సీఎండీ ఎన్.బలరామ్

**హైదరాబాద్ నవంబరు 19, తెలుగు వెలుగు**

సింగరేణి సంస్థ బొగ్గు వినియోగదారులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ నాణ్యత విషయంలో ఎప్పటికప్పుడు అభిప్రాయాలను సేకరిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ వస్తోందని, బొగ్గు రక్షణతోపాటు నాణ్యతకు సమ ప్రాధాన్యం ఇస్తూ వినియోగదారుల వాణిజ్య విజయాలను తమ విజయంగా భావిస్తోందని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణిలో బొగ్గు నాణ్యతను పెంచడానికి పటిష్ట యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన నాణ్యత వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.



ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సింగరేణి తో పాటు ప్రతి కంపెనీ నాణ్యతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని గమనించిన సింగరేణి బొగ్గు నాణ్యత ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. గతంలో తామ నిర్వహించిన సమావేశాల్లో వినియోగదారులు పేర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని, ముఖ్యంగా నాణ్యత పెంపుదలతోపాటు బొగ్గు ధరలు, పెనాల్టీలను కూడా తగ్గించడం జరిగిందన్నారు. దశాబ్దాల కాలంగా సింగరేణి నుంచి బొగ్గును స్వీకరిస్తున్న వినియోగదారులకు ధన్యవాదాలు తెలుపుతూ సింగరేణి విజయం వినియోగదారుల విజయం అని పేర్కొన్నారు. నాణ్యమైన బొగ్గు సరఫరాకు సింగరేణివ్యాప్తంగా నియమించిన నాణ్యత విభాగం అధికారులు, ఏరియా జీఎంలు సమష్టిగా కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ బి వెంకన్న మాట్లాడుతూ సింగరేణి సంస్థ నాణ్యత ప్రమాణాలకు తీసుకున్న చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ బొగ్గు వినియోగదారుల సంస్థలు ఎన్టీపీసీ, తెలంగాణ జెన్కో, ఏపీ జెన్కో, కర్ణాటక పవర్ కార్పొరేషన్ తదితర సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ.. నాణ్యత పెంపుదలకు సింగరేణి తీసుకుంటున్న చర్యలను అభినందించారు. నాణ్యత ప్రమాణాలను పాటించిన శ్రీరాంపూర్, రామగుండం-2, మందమర్రి ఏరియాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సీఎండీ ఎన్.బలరామ్ అందజేశారు. వినియోగదారులకు జ్ఞాపికలను అందజేశారు. డైరెక్టర్(ఈ అండ్ ఎం) ఎం.తిరుమలరావు, జనరల్ మేనేజర్ క్వాలిటీ కార్పొరేట్ కె వెంకటరమణ, జీఎం(కో ఆర్డినేషన్) టి. శ్రీనివాస్, ఏరియాల జీఎంలు, రీజినల్ క్వాలిటీ జీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరను కట్టుకోవడం గౌరవంగా భావిస్తా

### ఆడబిడ్డలకు నాణ్యమైన సారీలు అందజేస్తున్నం
### ఇందిరమ్మ చీరల పంపిణీపై రాష్ట్ర మంత్రి శ్రీమతి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్: నవంబర్ 19 తెలుగు వెలుగు**

రాష్ట్రంలో ఆడబిడ్డలందరికీ అందిస్తున్న నాణ్యమైన ఇందిరమ్మ చీరను తాను కూడా కట్టుకుంటానని... పేద మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న పథకంలో భాగంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరను కట్టుకోవడం తాను గౌరవంగా భావిస్తానని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి మంత్రి సురేఖ హాజరయ్యారు. అనంతరం అక్కడే ఆమె మీడియాతో మాట్లాడుతూ... మహిళల గౌరవాన్ని పెంపొందించేందుకు నాణ్యమైన చీరలు అందించాలన్న సంకల్పంతోనే పంపిణీ కొంత ఆలస్యం జరిగిందని వివరించారు. గత ప్రభుత్వ



హయాంలో నాణ్యత లేని చీరలు పంపిణీ చేసి... చీరల పంపిణీ ప్రక్రియను మొత్తం అభాసుపాలు చేశారన్నారు.

అయితే, తమ ప్రభుత్వం మాత్రం ఉక్కు మహిళ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించామని వ్యాఖ్యానించారు. నాణ్యమైన చీరలు అందించే ఈ పథకాన్ని రెండు విడతలుగా అమలు చేస్తున్నామన్నారు. మొదటి విడతలో భాగంగా నేటి నుంచి తెలంగాణ తల్లి ఆవిష్కరణ దినోత్సవమైన డిసెంబర్ 9 వరకు గ్రామీణ మహిళలకు చీరల పంపిణీని పూర్తి చేస్తామన్నారు. రెండో విడతలో భాగంగా మార్చి 1, 2026 నుంచి పట్టణ ప్రాంత మహిళలకు చీరల పంపిణీ చేపడతామమన్నారు. మొదటి విడతలో 65 లక్షల చీరలు, రెండో విడతలో 35 లక్షల చీరలు పంపిణీ చేస్తామన్నారు. మొత్తంగా కోటికి పైగా నాణ్యమైన చీరలను కోటి మంది మహిళలకు అందజేయాలన్న సంకల్పంతో ముందుకు వెళతామన్నారు. అర్హులైన ప్రతి మహిళకు నాణ్యమైన చీర అందించాలన్నదే తమ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ఇందిరమ్మ చీరలను పూర్తిగా సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేస్తున్నారని, ఉత్పత్తి ఆలస్యం అవుతున్న నేపథ్యంలో రెండు విడతల్లో పంపిణీ చేపడుతామన్నారు. చీరల నాణ్యత విషయంలో రాజీ పడటం లేదని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు.

# భవిష్యత్తు తరాలకు మేలు చేసేలా విజన్ డాక్యుమెంట్: డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: రాష్ట్రం రెండేళ్లలో సాధించిన ప్రగతి, భవిష్యత్తును ప్రపంచానికి చూపడమే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్లో ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో 2047 విజన్ డాక్యుమెంట్పై సమావేశం నిర్వహించారు. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్య సాధన కోసం అడుగులు వేస్తున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. ఐఎస్బీ అధికారులు.. వివిధ శాఖలను సంప్రదించి ప్రాథమిక కసరత్తు పూర్తి చేశారన్నారు. తెలంగాణను ఎలా తీర్చిదిద్దనున్నామో డాక్యుమెంట్ ద్వారా వివరించాలని నిర్ణయించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు.

రెండేళ్లలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణం తదితర విషయాలను డాక్యుమెంట్‌లో ప్రస్తావించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ శాఖల కార్యదర్శులు, మంత్రులతో చర్చించి విజన్ డాక్యుమెంట్‌కు తుది రూపు తీసుకురావాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, సీఎస్ రామకృష్ణరావు, ఉన్నతాధికారులు జయేష్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ఎస్సై అరెస్టుపై ఏసీబీని ప్రశంసించిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్

**హైదరాబాద్: నవంబర్ 19 తెలుగు వెలుగు**

మెదక్ జిల్లాలోని టేక్మల్ సబ్-ఇన్‌స్పెక్టర్‌ను అవినీతి ఆరోపణలపై పకడ్బందీగా అరెస్టు చేసిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) బి. శివధర్ రెడ్డి బుధవారంనాడు అభినందించారు. ఆయన ఏసీబీ డీజీ చారు సిన్హాతో పాటు, ఏసీబీలోని ఇతర అధికారులు మరియు సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ అవినీతిపరులైన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించవద్దని ఏసీబీకి సూచించారు. లంచం తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న టేక్మల్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేసిన అనంతరం స్థానిక ప్రజలు సంబరాలు చేసుకున్న సంఘటనపై పోలీసు అధికారులు, సిబ్బంది తమ పనితీరుపై స్వీయ సమీక్ష చేసుకోవాలని డిజిపి సూచించారు. లంచం తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారి అరెస్టుపై స్థానిక ప్రజలు పటాకులు కాల్చి బహిరంగంగా సంబురాలు జరుపుకొనే సంఘటన ప్రజల నుండి ఒక బలమైన సందేశాన్ని పంపుతుందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అభిప్రాయపడ్డారు. ఆ సంఘటన పోలీసుల పట్ల ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు.

ప్రజలు అవినీతిని ఏ మాత్రం ఉపేక్షించరని, పోలీసుల నుండి వారు శాంతిభద్రతలను, చక్కని పోలీసింగ్ ను కోరుకుంటారని, ప్రజలను పీడించేవారి పట్ల నిర్దయగా ఉంటారని ఈ సంఘటన రుజువు చేసిందని ఆయన అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎవరైనా అవినీతికి పాల్పడితే వారి పైన పర్యవేక్షణ చేసే అధికారుల లోపమేనని భావిస్తానని, వారి మీద కూడ చర్యలు తీసుకుంటామని డిజిపి హెచ్చరించారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది నీతి, నిజాయితీలో పని చేయాలన్నారు.

## సచివాలయం లో హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా.



**హైదరాబాద్ నవంబర్ 19 తెలుగు వెలుగు**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని డా. B R%అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లోని మూడో అంతస్థులో సెక్రటేరియట్ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం రేనోవా హాస్పిటల్స్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన AI Based మెగా కార్డియాక్ హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు.

ఈ హెల్త్ క్యాంపు లో సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ ఆద్వర్వం లో వచ్చిన ఉద్యోగులకు రేనోవా హాస్పిటల్ అద్వర్యం లో వచ్చిన వైద్య సిబ్బంది అత్యాధునిక ఎక్విప్ మెంట్ సాయం తో BP , GRBS , ECG , 2D Echo పరీక్షలను నిర్వహించారు . కార్డియాలజీ , జనరల్ ఫీజిషన్ సేవలను free కన్సల్టేషన్ సేవలను ఉద్యోగులకు అందించారు .

ఈ సందర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ..మారుతున్న జీవన శైలిలలో భాగంగా ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు . ఉద్యోగుల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానికుందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా. సచివాలయ ఉద్యోగులకు హెల్త్ క్యాంపు పెట్టి వైద్య సేవలను , పరీక్షలను ఉచితంగా అందించిన రేనోవా ఆసుపత్రి వైద్య సిబ్బంది ని మంత్రి దామోదర్ రాజనర్సింహా అభినందించారు.

## NPL-6కు అన్ని విధాలుగా సహకరిస్తా

### గ్రామీణ క్రీడాకారులకు ఎల్లవేళలా సహకారం



**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**
**ఈనెల 28 నుంచి జరిగే NPL-6 పోస్టర్**

హైదరాబాద్ నవంబర్ 19 జన తెలంగాణ, గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఎల్లవేళలా తాను సహకారం అందిస్తానని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు

నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఈ నెల 28 నుంచి డిసెంబర్ 12 వరకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే NPL-6 పోస్టర్ ను నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో పాటు నిర్వాహకులతో కలిసి మంత్రి బుధవారం సెక్రటేరియట్లో ఆవిష్కరించారు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టోర్నమెంట్ కు అన్ని విధాలుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఇలాంటి క్రీడలు గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.

నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్,రెడ్డిలివైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి ఇలాంటి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు

క్రీడాకారులంతా ఈ టోర్నమెంట్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

టోర్నమెంట్ పాల్గొనే విజేతలకు మొదటి బహుమతిగా Rs2,22,222,

ద్వితీయ బహుమతి గా Rs. 1,11,111అందచేయడం జరుగుతుందని తెలిపారు

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఆంగోతు

ప్రదీప్ నాయక్,కేసాని వేణుగోపాల్ రెడ్డి, నిర్వాహకులు బోనగిరి ప్రభాకర్,ముత్తినేని నాగేశ్వరరావు,పాలకూరి శ్రీధర్, గంజి గిరి,కోమటిరెడ్డి శేఖర్ రెడ్డి,సాయి,చిన్ని రంగ, మధు,నవీన్ రెడ్డి నాని తదితరులు పాల్గొన్నారు

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456